PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 109 | విజయవాడ, ఆదివారం 20 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 20 November 2022 | Rs

'రెగ్యులర్'పై కమిటీలతో కాలయాపన

- విద్యా సంస్థల్లో కాంట్రాక్టు సిబ్బంది ఆర్తనాదాలు

లోపలి పేజీలో..

హోరెత్తిన ఇండియన్ రేసింగ్ లీగ్

హుస్సేన్ సాగరతీరంలో ప్రారంభించిన మంత్రి కెటిఆర్

రైతు రక్షణకు

మలిదశ పోరాటం

- ఢిల్లీ ఉద్యమ స్ఫూర్తితో కదలాలి
- రాష్ట్ర రైతు సెమినార్‌లో హన్నన్ మొల్లా పిలుపు
- ప్రభుత్వ విధానాలే సంక్షోభానికి కారణమని ఉద్ఘాటన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- గుంటూరు

అలుపెరుగని రైతాంగ ఉద్యమం ఫలితంగా నల్ల వ్యవసాయ చట్టాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకొని నవంబర్ 19తో ఏడాదైందని, పంటల మద్దతు ధరలకు చట్ట బద్ధత, రుణమాఫీ, విద్యుత్ చట్టం రద్దు వంటి ప్రధాన హామీలు నెరవేర్చకుండా అలానే ఉన్నాయని, వాటి సాధన కోసం మలిదశ పోరాటానికి రైతులు సిద్ధం కావాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా పిలుపునిచ్చారు. దేశంలో వ్యవసాయ సంక్షోభానికి సర్కారు అమలు చేస్తున్న విధానాలే కారణమన్నారు. రైతును కాడుకుంటేనే దేశం మనుగడ సాధ్యమని, రైతు, వ్యవసాయ పరిరక్షణ తక్షణావశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. 19, 20 తేదీల్లో రెండు రోజులపాటు గుంటూరులో జరుగుతున్న ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను పురస్కరించుకొని శనివారం 'వ్యవసాయ రంగ సంక్షోభం- మద్దతు ధరల చట్టం- ప్రభుత్వ విధానాలు' అన్న అంశంపై రాష్ట్ర సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

సదస్సులో మాట్లాడుతున్న అశోక్ ధావలే

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి క్రిష్ణయ్య అధ్యక్షత వహించారు. హన్నన్ మొల్లా సెమినార్‌ను ప్రారంభించి ప్రసంగిస్తూ జాతీయోద్యమ కాలంలో 1936లో ప్రారంభమైన ఎఐకెఎస్ రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న భూమి, వడ్డీ వ్యాపారుల ఆగడాలు, గిట్టుబాటు ధరల వంటి పలు సమస్యలపై చారిత్రాత్మక ఉద్యమాలు నిర్మించిందని వివరించారు.

ఇంకా ఏమన్నారంటే... కాంగ్రెస్ ప్రభుత్వం భూసంస్కరణలు, దున్నేవానికే భూమి కార్యక్రమాలు చేపట్టనందున వ్యవసాయ సమస్య అలానే కొనసాగుతూ వచ్చింది. 1991లో సరళీకరణ విధానాలొచ్చాక అప్పటి వరకు సమస్యగా ఉన్నది కాస్తా సంక్షోభం రూపం సంతరించుకుంది. 18 ఏళ్లల్లో 4 లక్షల మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పటికీ రోజుకు 50 మంది బలవంతంగా చనిపోతున్నారు. మోడీ ప్రభుత్వం నయా-ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేస్తుండటంతో వ్యవసాయ సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. మోడీ అధికారంలోకి రాకముందు రైతులకు స్వామినాథన్ సిఫారసుల మేరకు ఉత్పత్తి ఖర్చులకు మిగతా 5లో

ఏప్రిల్ 5న 'చలో పార్లమెంటు'

- ఐదు లక్షల మందితో భారీ ర్యాలీ
- గుంటూరులో ఎఐకెఎస్ కౌన్సిల్ భేటీలో నిర్ణయం

లోపలి పేజీలో..

వ్యవసాయ బావులకు విద్యుత్ మీటర్లు

- ఉత్తరప్రదేశ్‌లో రైతుల ఆగ్రహం
- మీటర్ల తొలగింపు.. అధికారుల నిర్బంధం

లోపలి పేజీలో..

కేరళలో అయ్యప్ప భక్తుల బస్సు బోల్తా

- ఏలూరు జిల్లాకు చెందిన 18 మందికి గాయాలు వారిలో నలుగురి పరిస్థితి విషమం
- ప్రమాదంపై ముఖ్యమంత్రి జగన్ ఆరా

పరిహార నిధికి ప్రతిపాదన

- నిర్ణయం వచ్చే సమావేశాల్లో
- చేయగలిగినంతా చేశాం : కాప్ 27 అధ్యక్షుడు

షర్మ్ ఎల్ షేక్ : వాతావరణ మార్పుల కారణంగా నష్టపోతున్న దేశాలకు పరిహార నిధిని (లాస్ అండ్ డ్యామేజి ఫైనాన్స్ ఫెసిలిటీ) ఒక ప్రతిపాదనగా ఒప్పంద ముసాయిదాలో చేర్చడానికి కాప్27లో అంగీకారం కుదిరింది. శనివారం సాయంత్రం వరకు జరిగిన చర్చల్లో అభివృద్ధి చెందిన దేశాలు ఈ మేరకు అంగీకరించాయి. దీంతో సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఈ మేరకు ముసాయిదా కాపీని అధ్యక్షవర్గం విడుదల చేసింది. సభ్య దేశాల పరిశీలన అనంతరం దీనిని అధికారికంగా విడుదల చేయనున్నారు. 'లాస్ అండ్ డ్యామేజి ఫైనాన్స్ ఫెసిలిటీని ఏర్పాటుచేయడానికి షర్మ్ ఎల్ షేక్ లో జరిగిన సమావేశంలో ప్రతిపాదిస్తున్నాం. ఇతర అంశాలను తరువాత నిర్ణయిస్తారు' అని ముసాయిదాలో పేర్కొన్నారు. ముసాయిదాలో ఈ అంశాన్ని చేర్చడం అభివృద్ధి చెందుతున్న దేశాల డిమాండ్‌కు అనుగుణంగా కనపడుతున్నప్పటికీ ఆచరణలోకి రావడం మాత్రం అభివృద్ధి చెందిన దేశాల నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. వచ్చే ఏడాది నవంబర్-డిసెంబర్ నెలల్లో జరగనున్న కాప్-28లో దీనిపై మరోసారి చర్చించనున్నారు. ఆ సమావేశంలో నిధిని ఎంత మొత్తంతో ఏర్పాటు చేయాలి? పరిహారాన్ని చెల్లించడానికి నిబంధనలేమిటి అన్న అంశాలను చర్చించనున్నారు. దీంతో ఏ దశలోనైనా దీనిని తిప్పికొట్టే అవకాశం ధనిక దేశాల చేతుల్లో ఉంది. నిజానికి, కాప్ 27 సమావేశం శుక్రవారం సాయంత్రమే ముగియాల్సిఉంది. అయితే, వాతావరణ నష్టాల పరిహార అంశం తేలకపోవడంతో చర్చలు కొనసాగాయి. శుక్రవారం రాత్రంతా కూడా ఈ అంశంపైనే చర్చలు జరిగాయి. యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు 'అరకొరగా అనుకునేదానికన్నా అసలు ఒప్పందం చేయకపోవడమే మంచిది' అని వాదించారు. కర్బన కాలుష్యానికి అధికంగా

కాప్27 అధ్యక్షుడు సమిర్ షౌర్కే

కారణమవుతున్న దేశాలన్ని పరిహారం చెల్లింపునకు బాధ్యత తీసుకోవాలని యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు వాదించారు. దీనిని ప్రాతిపదికగా తీసుకుంటే భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఆ జాబితాలోకి రానుండటంతో సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరకు, శనివారం మధ్యాహ్నం తరువాత ముసాయిదాలో ఆ అంశాన్ని చేర్చడానికి ధనిక దేశాలు అంగీకరించాయి. అదే సమయంలో భారత్ లేవనెత్తిన శిలాజ ఇంధనాల అంశాన్ని మాత్రం ముసాయిదాలో చేర్చలేదు.

బాధ్యతగా వ్యవహరించాలి : కాప్27 అధ్యక్షుడు

వాతావరణ లక్ష్యాలను సాధించడానికి సభ్య దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని కాప్27 అధ్యక్షుడు సమిర్ షౌర్కే అన్నారు. శుక్రవారం రాత్రంతా చర్చలు సాగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'మేం చేయగలిగినంతా చేశాం. అన్ని విధాల సానుకూల ఫలితం వస్తుందని ఆశించాం. కానీ, ఒప్పందం కుదుర్చుకోవాలని ఎవరినీ ఒత్తిడి చేయలేం. చర్చలు జరగడం కూడా మంచిదే?' అని ఆయన్నారు. భూతాపాన్ని 1.5 సెల్సియస్ డిగ్రీలకు తగ్గించాలన్న లక్ష్యాన్ని ఇంకా సాధించాల్సే ఉందని ఆయన గుర్తు చేశారు. 'తాజా సమావేశంలో కూడా మనం రాజీ వైఖరినే అవలంభించాం.' అని చెప్పారు. అయితే, ఎంతో కొంత పురోగతి ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

పరిహారం లేకుండా భూసేకరణా?

- విఎంసి తీరుపై హైకోర్టు ఆగ్రహం
- విఎంసి పూర్వ కమిషనర్‌కు జరిమానా

ప్రజాశక్తి, అమరావతి

ప్రజా ప్రయోజనం పేరిట సేకరించే భూమికి ఎటువంటి పరిహారం ఇవ్వబోమని, ఉచితంగానే ఇవ్వాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (విఎంసి) 2016లో షరతులు విధించిన వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా విఎంసి పూర్వ కమిషనర్‌కు ధర్మాసనం జరిమానా విధిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. విజయవాడ మెట్రో కారిడార్‌కు భూమి ఉచితంగా ఇస్తేనే భవన నిర్మాణాలకు అనుమతి ఇస్తామని 2016లో విఎంసి కమిషనర్ షరతు విధించారు. ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా పరిహారం కూడా కోరకుండా భూమి ఉచితంగా అందజేయాలని కమిషనర్ షరతు పెట్టడాన్ని హైకోర్టు రద్దు చేసింది. అనాటి కమిషనర్ కోర్టు ఖర్చుల కింద రూ.25 వేలను పిటిషనర్‌కు చెల్లించాలని జస్టిస్ రవినాథ్ తిల్హారీ ఇటీవల తీర్పు చెప్పారు. కమిషనర్ ఏపదవిలో ఉన్నా, రిటైర్ అయినా తీర్పు ప్రతిని ఆయనకు అందజేసి పాతిక వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. విజయవాడలోని బందరు రోడ్డులో 346 చదరపు గజాల జాగాను వేణుగోపాలరావు అనే వ్యక్తి నుంచి బొమ్మదేవర వెంకట సుబ్బారావు కొనుగోలు చేశారు. మెట్రో కారిడార్ కోసం ఆ స్థలం అవసరమైనప్పుడు ఎలాంటి పరిహారం అడగరాదని అఫిడవిట్ ఇవ్వాలని 2016లో కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. భవన నిర్మాణ రెన్యూవల్‌కు అనుమతి ఇవ్వాలంటే ఆవిధమైన అఫిడవిట్ దాఖలు చేయాలన్న కమిషనర్ నిర్ణయాన్ని సవాల్ చేసిన కేసులో హైకోర్టు నాటి కమిషనర్ రూ.25 వేలు పిటిషనర్‌కు ఖర్చుల కింద ఇవ్వాలని తీర్పు చెప్పింది.

జొమాటోలో 3% ఉద్యోగులకు ఎసరు

న్యూఢిల్లీ : టెక్, గిగ్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్నాయి. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ అయిన జొమాటో 3 శాతం మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రక్రియ ప్రారంబమైనట్లు సమాచారం. వివిధ విభాగాలకు చెందిన దాదాపు 100 మంది ఉన్నత ఉద్యోగులను ఇంటికి పంపించినట్లు తెలిసింది. త్వరలోనే మరింత మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనుంది. జొమాటోలో ప్రస్తుతం 3,800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 'పొదుపు' చర్యల్లో భాగంగా ఉద్యోగులను కుదించుకుంటున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. పనితీరు ఆధారిత మదింపు ప్రక్రియలో భాగంగానే 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్నామని తెలిపారు.

విభజన హామీల అమలుకు

26న ఢిల్లీలో నిరసన

- ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపునకు సిపిఎం మద్దతు : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

విభజన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రత్యేక హోదా సాధన సమితి ఈ నెల 26న ఢిల్లీలో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి తమ పార్టీ మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతపురంలోని గణేనాయక్ భవనంలో శనివారం ఆయన ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. విభజన హామీల్లో ఏ ఒక్కటీ బిజెపి ప్రభుత్వం అమలు చేయకుండా మాట తప్పిందని వి.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర పర్యటనకు ప్రధానమంత్రి మోడీ వచ్చిన సమయంలోనూ వీటిపై ఎటువంటి ప్రకటనా చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించలేని పరిస్థితుల్లో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఉండడం విచారకరమన్నారు. ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ప్రత్యేక హోదా సాధన

మీడియాతో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, వేదికపై చలసాని శ్రీనివాస్, రాంభూపాల్, జాఫర్, నరేష్

సమితి ఆధ్వర్యంలో బిజెపియేతర పక్షాలన్నింటినీ కలుపు కుని ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ నెల 26న ఢిల్లీలో నిరసన చేపట్టాలని నిర్ణయించినట్టు చెప్పారు. విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ డిసెంబర్, జనవరి నెలల్లో యువజన, విద్యార్థి సంఘాలతో కలసి ప్రత్యేక హోదా సాధన సమితి, వామపక్షాలు యాత్ర చేపట్టనున్నట్టు తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ అని రాష్ట్రంలో వైసిపి చేపట్టిన కార్యక్రమాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు వి.శ్రీనివాసరావు స్పందిస్తూ, అభివృద్ధి వికేంద్రీకరణ అంటే స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు కేటాయించడమని చెప్పారు. రాష్ట్రంలో సర్పంచులకు నిధులు, అధికారాలూ లేకుండా చేయడం కాదన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రాల అధికారాలను లాగేసుకుంటోందని తెలిపారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉంటోందన్నారు. రాష్ట్రంలో మూడు రాజధానులు అని చెప్పిన వారు, ఇప్పుడు వైజాగ్ ఒక్కటే రాజధాని అని చెబుతున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ లేదు. రైల్వేజోన్ లేదు. సుజలస్రవంతి లేదు. ఇవేవీ లేకుండా అభివృద్ధి ఎలా జరుగుతుందని, ఎటువంటి అభ్యంతరాలూ లేకపోయినా కర్నూలులో హైకోర్టు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో గాలి పర్యటనలు జరుపుతున్నారు తప్ప, విభజన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇటీవల ప్రధాని రాష్ట్రానికి వచ్చే ముందు గుజరాత్‌లో రెండు లక్షల కోట్ల రూపాయల నిధులతో పరిశ్రమలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో మాత్రం సహజవాయువును తరలించుకుపోయే పైపులైన్‌ను వేసి దాన్ని గొప్పగా ప్రచారం చేసుకుంటుండడం విడ్డూరంగా మిగతా 5లో

డిగ్రీలో 2,04,299 సీట్లు ఖాళీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కోర్సుల్లో సీట్లు భారీగా మిగిలాయి. సగానికి సగం కూడా భర్తీ కాలేదు. రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలల్లో అందుబాటులో ఉన్న మొత్తం 3,46,777 సీట్లకు 2,04,299 భర్తీ కాలేదు. డిగ్రీ అడ్మిషన్ల కోసం చేపట్టిన కౌన్సిలింగ్ శనివారంతో ముగిసింది. మూడు దశల్లో జరిగిన ఈ కౌన్సిలింగ్‌లో 1,42,478 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. తొలిదశలో 84,549 సీట్లు, ద్వితీయ దశలో 38,645 సీట్లు, తుదిదశలో 18,284 సీట్లలోనే విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ కళాశాలల్లో 57,061 సీట్లు ఉండగా 26,227 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా.. ప్రైవేట్ ఎయిడెడ్‌లో 23,939 సీట్లకు 7276, ప్రైవేట్ అన్ ఎయిడెడ్‌లో 2,62,970 సీట్లకు 1,06,650 విద్యార్థులు చేరారు. విశ్వవిద్యాలయాల కళాశాలల్లో 2,807 సీట్లు ఉండగా..1,325 భర్తీ అయ్యాయి. డిగ్రీలో మొత్తం 22 కోర్సులు ఉండగా 3 కోర్సుల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు.

రాజ్యాంగ విరుద్ధం!

మధ్యప్రదేశ్ 'మత' చట్టంపై హైకోర్టు ఉత్తర్వులు

భోపాల్ : మత స్వేచ్ఛ పేరుతో దానిని హరించేలా మధ్య ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన చట్టంలోని ఒక సెక్షన్‌ను రాజ్యాంగ విరుద్ధమని ఆ రాష్ట్ర హైకోర్టు ప్రకటించింది. ఈ మేరకు ఆ సెక్షన్ అమలును నిలిపివేస్తూ తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేసింది. ఆ చట్టంలోని పదవ సెక్షన్ ప్రకారం మతం మారాలని భావించిన వ్యక్తి మత మార్పిడికి 60రోజులు ముందుగా జిల్లా మేజిస్ట్రేట్‌కు తెలియజేయాల్సి వుంటుంది. ఆ కార్యక్రమాన్ని నిర్వహించే మత పెద్ద కూడా 60 రోజుల నోటీసు ఇవ్వాలని సబ్‌సెక్షన్ 2లో పేర్కొన్నారు. వీటిని ఉల్లంఘించిన వారికి మూడు నుండి ఐదేళ్ల శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉది. ఈ నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన ఏడు పిటిషన్లను విచారించిన కోర్టు సెక్షన్ 10 మొత్తం రాజ్యాంగ విరుద్ధంగా ఉందని భావిస్తున్నట్లు జస్టిస్ సుజోయ్ పాల్, పి.సి .గుప్తాలతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ మేరకు 32 పేజీల ఆదేశాలను విడుదల చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రభుత్వం, సెక్షన్ 10ని ఉల్లంఘించినందుకు ఎవరినీ ప్రాసిక్యూట్ చేయరాదని పేర్కొంది. ప్రలోభాలు పెట్టి వివాహం చేసుకోవడాన్ని లేదా అక్రమ మత మార్పిడిని నివారించే లక్ష్యంతో 1968 నాటి మధ్యప్రదేశ్ మత స్వేచ్ఛా చట్టాన్ని సవరించినట్లు గతంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, కలెక్టర్‌కు ముందుగా తెలియచేయాలనడం రాజ్యాంగ విరుద్ధమని, అటువంటి చర్యల వల్ల దాడులు మరింత పెరిగే అవకాశం ఉందని పిటిషన్ దారుల పట్ల వాదించిన న్యాయవాది హిమాంశు మిశ్రా మీడియాకు చెప్పారు.

జైలు నుంచి గృహ నిర్బంధంలోకి...

ముంబయి : కోరెగావ్-బీమా కేసులో అరెస్టయి 2020 ఏప్రిల్ నుంచి జైల్లో వుంటున్న 70 ఏళ్ల సామాజిక కార్యకర్త గౌతమ్ నవలఖాను సుప్రీంకోర్టు ఆదేశాలననుసరించి శనివారం జైలు నుంచి విడుదల చేసి గృహ నిర్బంధంలో వుంచారు. ఆరోగ్యానికి సంబం ధించి నవలఖా కోర్టును ఉద్దేశపూర్వకం గానే తప్పు దారి పట్టిస్తున్నారంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శుక్రవారం వాదించింది. ఆ వాదనలను తోసిపుచ్చిన కోర్టు ఆయనను ఇకపై గృహంలో నిర్బంధించాలని ఆదేశాలు జారీ చేసింది. 48 గంటల వ్యవధిలో ఆయనను గృహ నిర్బంధానికి తరలించాలని కోర్టు గతవారం ఆదేశాలు జారీ చేసినా, విడుదల ఆలస్యమైంది. దీనిపై కోర్టు శుక్రవారం తీవ్రంగా మండిపడింది. ఎన్ఐఎ జాప్యం చేసే ఎత్తుగడలను అవలంబిస్తోందని వ్యాఖ్యానించింది. 24గంటల్లోగా జైలు నుంచి విడుదల చేసి గృహ నిర్బంధంలో ఉంచాలని ఆదేశించింది. ఎన్ఐఎ శనివారం ప్రత్యేక కోర్టుకు విడుదలకు సంబంధించిన నివేదిక సమర్పిం చింది. కోర్టు విడుదల మెమోను జారీ చేసింది. నవీ ముంబయిలో ఆయన ఎక్కడ వుండాలను కుంటే అక్కడే వుంచుతారు. నవలఖా ప్రస్తుతం పలు రకాల రుగ్మతలతో బాధపడుతున్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధమే!

- 'ఇదేం ఖర్మ' ప్రారంభంలో బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోవడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'ఇదేం ఖర్మ' పేరిట వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రచార కార్యక్రమాన్ని బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 'బాదుడే బాదుడు' కార్యక్రమం తరువాత డిసెంబర్ 1వ తేది నుంచి కొత్త కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశించారు. . ఇగోలు పక్కన పెట్టి నాయకులు పని చెయ్యాలని సూచించారు. బాదుడే బాదుడు కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రభుత్వ దాడులు, వేధింపులతో ప్రజలు విసిగిపోయారని, అందుకే తన సమావేశాలకు పెద్ద ఎత్తున సంఘీభావం చెబుతున్నారని అన్నారు. ఓటుకు వైసిపి వాళ్లు రూ.10వేలు ఇచ్చినా, అవినీతి పోలీసులు ఉన్నా గట్టిగా ఎదుర్కోవాలని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. జగన్ ఆంధ్రప్రదేశ్ ద్రోహి అని విమర్శించారు. అమరావతి రాజధాని అని

వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు

అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు జగన్, అతని పార్టీ ఒప్పుకుందా లేదా అని ప్రశ్నించారు. ఆ రోజు కర్నూలులో హైకోర్టు కావాలని, విశాఖ పాలనా రాజధాని కావాలని ఎందుకు అడగలేదని నిలదీశారు. జగన్ మాట మారిస్తే తన బానిసలుగా అందరూ మార్చాలా అని మండిపడ్డారు. అసత్యాలను పదేపదే చెప్పి అందరినీ నమ్మించే ప్రయత్నం వైసిపి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని, నేతలు సిద్ధం కావాల్సిన సమయం ఇదేనని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసివేశారని, విద్య, ఆరోగ్య రంగాలను సైతం నాశనం చేశారని విమర్శించారు. పేదవాళ్లకు ఇంటిపేరుతో ప్రభుత్వం రూ.6వేల కోట్ల అవినీతికి పాల్పడిందని మండిపడ్డారు. ప్రజల్ని హక్కుల్ని జగన్ పూర్తిగా కాలరాస్తున్నారని అన్నారు. స్థానిక మిగతా 2లో

'ఇదేం కర్మ' బాబూ : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ టిడిపి చేపట్టనున్న 'ఇదేం కర్మ' ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. శనివారం నాడు తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాస్తవానికి ప్రజానీకమే 'ఇదేం కర్మబాబూ' అంటున్నారని ఆయన పేర్కొన్నారు. శాస్త్రీయ విధానంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న రాజధాని వికేంద్రీకరణకు ప్రజల నుండి వస్తున్న మద్దతును చూసే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నిరాశ నిస్పృహలతో ఉన్నారని పేర్కొన్నారు. అందుకనే తీవ్ర అసహనంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని సజ్జల విమర్శించారు. రాజధాని వికేంద్రీకరణ ఎందుకు అవసరమో ప్రజల్లోకి వెళ్లి స్పష్టంగా చెబుతున్నామని, అదే తీరులో అమరావతిలోనే రాజధాని ఎందుకుండాలో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అసహనంతో చంద్రబాబు ఊగిపోతున్న పరిస్థితినీ, ఆయన విన్యాసాలనూ కర్నూలు ప్రజలు చూశారన్నారు. న్యాయ రాజధానిపై టిడిపి వైఖరి ఏంటి అని ప్రజలు అడిగితే దానికి సమాధానం చెప్పకుండా బెదిరింపులకు దిగడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో అన్ని చిట్‌ఫండ్స్ కార్యాలయాల్లో చేసినట్లుగానే 'మార్గదర్శి'లోనూ తనిఖీలు నిర్వహించారని, దానిని కక్ష సాధింపు అనడం సరైందికాదన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

చాగంటికి, గరికపాటికి గురజాడ పురస్కారం తగదు

- జనవిజ్ఞాన వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అధ్యాత్మిక ప్రవచనకర్తలు గరికపాటి నరసింహారావుకు, చాగంటి కోటేశ్వరరావుకు మహాకవి గురజాడ అప్పారావు స్మారక అవార్డును ఇవ్వడం తగదని జనవిజ్ఞాన వేదిక పేర్కొంది. ఈ మేరకు ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బి రాజశేఖర్ రాహుల్, జి మురళీధర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూఢాచారాలకు, చాందసవాద పోకడలకు వ్యతిరేకంగా పోరాడి..తన రచనలతో హేతువాదం, దేశభక్తి, శాస్త్రీయ ఆలోచనలతో ప్రజల్లో వైజ్ఞానిక స్ఫూర్తి నింపిన మహాకవి గురజాడ అని, ఆయన పేరిట ఉన్న పురస్కారాన్ని మూఢత్వ భావనలను ప్రచారం చేస్తున్న వారికి ఇవ్వడం సబబు కాదని పేర్కొన్నారు. గురజాడ సాంస్కృతిక సమాఖ్య దీనిపై పునరాలోచన చేసి వారికి ప్రకటించిన పురస్కారాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

2024లోనూ టిడిపిని తిప్పి కొడతారు : మంత్రి జోగి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. 2019 ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా టిడిపి తీరు మారడం లేదని, 2024లో ఆ పార్టీని శాశ్వతంగా పక్కన పెట్టేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిని విస్మరించినందునే చంద్రబాబును ప్రజలు తిరస్కరించారని, కుప్పంలో కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా చంద్రబాబు గెలిచే పరిస్థితి లేదని, మళ్లీ జగన్‌కే ప్రజలు పట్టం కడతారని పేర్కొన్నారు. జగన్ సుపరిపాలనను చూశాక..ఇక రాజకీయ సన్యాసం తప్పదనే చంద్రబాబు 'ఇవే చివరి ఎన్నికలు' అని ప్రకటించారని ఎద్దేవా చేశారు.

ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులపై అయోమయం : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్య కమిషనర్, వైఎస్ఆర్ ట్రస్టులకు వచ్చిన 1100 ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులపై అయోయమ పరిస్థితి నెలకొందని ఎపిటిఎఫ్ విమర్శించింది. అధికారులు తక్షణమే స్పందించి మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన డిడివోలకు చేర్చాలని ఎపిటిఎఫ్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో కోరారు. వైఎస్ఆర్ ట్రస్ట్, పాఠశాల విద్య కమిషనరేట్ సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే హెచ్‌ఓడి ద్వారా డిడివోలకు చేర్చాలని కోరారు.

డిఎ, లివ్ బిల్లులు చెల్లించాలి : టిఎన్‌యుఎస్

ఉద్యోగులకు అందాల్సిన డిఎ బకాయిలు, సరండర్ లివ్ బిల్లులు వెంటనే చెల్లించాలని టిఎన్‌యుఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తాము దాచుకున్న పిఎఫ్,ఎపిజిఎల్ఐ ఖాతాల నుంచి బిల్లులు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 5న 'చలో పార్లమెంటు'

- ఐదు లక్షల మందితో భారీ ర్యాలీ
- గుంటూరులో ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ భేటీలో నిర్ణయం
- 26న దేశ వ్యాప్తంగా రాజ్‌భవన్‌ల ముట్టడి

జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న హన్నన్ మొల్లా, వేదికపై అమ్రారామ్, విజ్జు కృష్ణన్, అశోక్ ధావలే, కృష్ణప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్రప్రభుత్వం అనుసరిస్తోన్న రైతాంగ వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో చేయాల్సిన పోరాట కార్యక్రమాలపై గుంటూరులో జరిగిన అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశం చర్చించింది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కౌన్సిల్ సమావేశం గుంటూరులోని బ్రాడీపేటలోగల పి.ఎల్.రావు భవన్‌లో శనివారం ప్రారంభమైంది. ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి హనన్ మొల్లా హాజరయ్యారు. హన్నన్ మొల్లా మాట్లాడుతూ రైతాంగానికి వ్యతిరేకంగా 2020లో బిజెపి ప్రభుత్వం చేసిన వ్యవసాయ నల్ల చట్టాలకు నిరసిస్తూ 540 సంఘాలతో 13 నెలల పాటు చారిత్రాత్మక పోరాటం నడిచిందన్నారు. దీంతో, కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి 2021 నవంబరు 19న ఈ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఇది దేశ వ్యాప్తంగా రైతులు సాధించిన విజయమన్నారు. ఈ నేపథ్యంలో నవంబరు 19 తేదీని విక్టరీ డేగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. నల్లచట్టాల రద్దు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు వచ్చే ఏప్రిల్ ఐదు పార్లమెంటు ముట్టడికి దేశ వ్యాప్తంగా రైతులను సమాయత్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీ సరిహద్దులో రైతాంగ పోరాటాలు ప్రారంభం అయి నవంబరు 26వ తేదీకి రెండేళ్ల అవుతున్న సందర్భంగా అదే రోజు దేశ వ్యాప్తంగా అన్ని రాజ్‌భవన్‌ల ఎదుట ర్యాలీలు నిర్వహించి గవర్నర్ల ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాలు పంపాలని సమావేశం నిర్ణయించింది. కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని, రైతు ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులు ఎత్తివేయాలని, ఉద్యమంలో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 60 ఏళ్లు దాటిన చిన్న, సన్నకారు రైతులకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని, పంటల బీమా పథకాన్ని పునర్ వ్యవస్థీకరించాలని, లఖింపూర్ ఘటనకు బాధ్యుడైన కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని తదితర డిమాండ్లపై రెండో దశ ఆందోళన చేపట్టాలని తీర్మానించారు. డిసెంబరు ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకూ దేశ వ్యాప్తంగా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. డిసెంబరు 13 నుంచి 16 వరకు త్రిచూర్‌లో జరగబోయే ఎఐకెఎస్ ఆలిండియా మహాసభలో తుది కార్యచరణ ప్రకటిస్తామని ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజ్జు కృష్ణన్ తెలిపారు. ఏప్రిల్ ఐదున రైతాంగ సమస్యలతోపాటు కార్మిక చట్టాల స్థానంలో నూతనంగా నిర్మించిన లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, తదితర సంఘాలతో కలిసి వచ్చే ఏడాది ఏప్రిల్ 5న ఐదు లక్షల మందితో పార్లమెంటు వరకు ర్యాలీ నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఢిల్లీలో జరిగే ర్యాలీకి సంబంధించి జనవరి 5 నుంచి మార్చి 31 వరకు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు, పాదయాత్రలు నిర్వహించనున్నామన్నారు. ఎఐకెఎస్ కోశాధికారి కృష్ణప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కేరళ, బెంగాల్, త్రిపుర, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, రాజస్థాన్‌తో తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

రైలును అడ్డుకున్న ప్రయాణికులు

బొకారో ఎక్స్‌ప్రెస్‌ను అడ్డుకున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - యలమంచిలి రూరల్ (అనకాపల్లి)

బొకారో ఎక్స్‌ప్రెస్ రైలును అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం రైల్వే స్టేషన్ వద్ద ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ప్రయాణికులు అడ్డుకున్నారు. ధన్‌బాద్ నుంచి అలెప్పీకి వెళ్తున్న బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులోని రిజర్వేషన్ బోగీల్లో జనరల్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు ఎక్కారు. ఈ విషయమై రిజర్వేషన్ బోగీల్లోని ప్రయాణికులు ఆర్‌పిఎఫ్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. రేగుపాలెం స్టేషన్ వద్ద రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణిస్తున్న జనరల్ టికెట్ ప్రయాణికులను కిందకు దింపేశారు. వారికి కేటాయించిన బోగీల్లోకి వెళ్లాలని చెప్పారు. అయితే అప్పటికే జనరల్ బోగీలు ఫుల్ అవడంతో తమకు ప్రత్యామ్నాయం చూపాలని జనరల్ టికెట్ ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఒకేసారి 300 మంది రైలు పట్టాలపై కూర్చోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. యలమంచిలి పోలీసులు రైల్వే స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. మీ అందరిని మరోక రైల్లో పంపేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పడంతో ఆందోళనను విరమించారు.

'రెగ్యులర్'పై కమిటీలతో కాలయాపన

- విద్యా సంస్థల్లో కాంట్రాక్టు సిబ్బంది ఆర్తనాదాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగ భద్రత కోసం 20 ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు ఎక్కువగా వీరిమీదే ఆధారపడి నడుస్తున్నాయి. రాష్ట్రంలో 471 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,729 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, 137 డిగ్రీ కళాశాలల్లో 719 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పనిచేస్తున్నారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో సుమారు 1140 మంది, డిగ్రీ కళాశాలల్లో 1200 మంది రెగ్యులర్ లెక్చరర్లు మాత్రమే పనిచేస్తున్నారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో 1100 మంది కాంట్రాక్టు లెక్చరర్లు ఉన్నారు. ఎపి రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థల్లో మరో 5 వేల మంది వరకు కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. 'అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తాం' అని వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినా ఒక్కరినీ కూడా రెగ్యులర్ చేయలేదు. రెగ్యులర్ చేస్తామనే పేరుతో గత టిడిపి ప్రభుత్వం దాటవేత ధోరణినే ఇప్పటి వైసిపి ప్రభుత్వం కొనసాగిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకుంది. ఈ కమిటీ పలుర్లు సమావేశాలు జరిపినా ఇంతవరకు రెగ్యులర్‌పై తేల్చలేదు. 5 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్ కాంట్రాక్టు లెక్చరర్లతో ఇటీవల చెప్పారు. అయితే వీరిలో విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారు ఒక్కరు కూడా లేరని రావత్ వారికి షాక్ ఇచ్చారు.

10 నెలలకే వేతనం

విద్యాసంస్థల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు కేవలం 10 నెలల వేతనం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోంది. వేసవి సెలవుల పేరుతో రెండు నెలలకు వేతనం చెల్లించడం లేదు. 12 నెలల రెన్యువల్ విధానాన్ని అమలు చేయాలని కాంట్రాక్టు లెక్చరర్లు, ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీలు డిమాండ్ చేయడంతో వైసిపి ప్రభుత్వమే 2020లో జివో విడుదల చేసింది. దీనిని కేవలం కాంట్రాక్టు లెక్చరర్లకు మాత్రమే 2020, 2021లలో అమలు చేసింది. ఈ విద్యాసంవత్సరం నుంచి నిలిపివేసింది. మరలా ఈ విద్యాసంవత్సరం 10 రోజులు బ్రేక్‌అప్‌తో 10 నెలల సర్వీస్‌ను అమలు చేస్తోంది. మరోవైపు రెగ్యులర్ ఉద్యోగులకు ప్రభుత్వం పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచింది. దీనిని తమకు కూడా వర్తింపచేయాలని కోరినా ప్రభుత్వం స్పందించడం లేదు. రెగ్యులర్ చేయాలని, 12 నెలల వేతనం చెల్లించాలని, పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలనే డిమాండ్లతో ఎపి ప్రభుత్వ విద్యాసంస్థల కాంట్రాక్టు లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఫెడరేషన్ ఈ నెల 27న రాష్ట్రస్థాయి నిర్వహించనుంది.

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సహాయక సిబ్బంది, గాయపడిన చిన్నారిని ఎత్తుకొని విలపిస్తున్న అయ్యప్ప భక్తుడు, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదారుస్తున్న స్థానిక ఎమ్మెల్యే

కేరళలో అయ్యప్ప భక్తుల బస్సు బోల్తా

- ఏలూరు జిల్లాకు చెందిన 18 మందికి గాయాలు
- వారిలో నలుగురి పరిస్థితి విషమం
- ముఖ్యమంత్రి జగన్ ఆరా

ఘటనాస్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర మంత్రి వీణాజార్జి

ప్రజాశక్తి- యంత్రాంగం

శబరిమలను దర్శించుకొని తిరిగి వస్తున్న ఏలూరు రూరల్ మండలానికి చెందిన అయ్యప్ప భక్తులు శనివారం ప్రమాదానికి లోనయ్యారు. వీరి ప్రయాణిస్తున్న బస్సు కేరళలోని పతనంమిట్ట వద్ద లోయలో బోల్తా పడింది. దీంతో, 18 మంది గాయపడ్డారు. వారిలో ఒక చిన్నారితో సహా నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల కథనం ప్రకారం... ఏలూరు రూరల్ మండలం చాటపర్రు, మాదేపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 80 మంది అయ్యప్ప మాలధారులు ఈ నెల 15న చిలకలూరిపేటకు చెందిన రెండు ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల్లో అయ్యప్పస్వామి దర్శనానికి శబరిమలై వెళ్లారు. దర్శనం అనంతరం దాదాపు 40 మంది శబరిమలైలోనే తమ మాలలను తీసివేశారు. పంబ నది సమీపంలో మాలలు తీసేందుకు దాదాపు మరో నలభై మంది శబరిమల నుండి తిరుగు ప్రయాణమయ్యారు. వారంతా ఒక బస్సులోనూ, మాలలు తీసివేసిన వారంతా మరో బస్సులోనూ ఎక్కారు. మాలధారులు ప్రయాణిస్తున్న బస్సుకు మార్గమధ్యంలోని పంబ సమీపాన పత్తనంతిట్ట లాహా సమీంలోని వాంచీవలవ్ వద్ద స్టీరింగ్ లోపం తలెత్తింది. దీంతో, ఘాట్ రోడ్డులో బస్సు మలుపు తిరగకుండా లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన 18 మందిని పత్తనంతిట్ట ఆస్పత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరిని మెరుగైన చికిత్స కోసం కొట్టాయం వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. ఎనిమిదేళ్ల చిన్నారి మణికంఠ కుడికాలికి శస్త్ర చికిత్స చేశారు. రాజశేఖర్, రాజేష్‌లకు కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తరుణ్‌కు శ్వాస సంబంధిత సమస్య ఉండడంతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. క్షతగాత్రులను ఆ ప్రాంత ఎమ్మెల్యే ప్రమోద్ నారాయణ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనే ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌తో మాట్లాడి విషయం తెలియజేశారు. క్షతగాత్రులకు తమ ప్రభుత్వం మెరుగైన చికిత్స అందిస్తోందని చెప్పారు. అదే మార్గంలో వెళ్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కెపి ఉదయభాను, సిఐటియు జిల్లా కార్యదర్శి పివి హర్షకుమార్ తదితరులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్, జిల్లా కలెక్టర్ దివ్య ఎస్ అయ్యర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొట్టాయం మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని ఆ రాష్ట్ర సహకార శాఖ మంత్రి విఎన్ వాసన్ పరామర్శించారు. కేరళలోని అ ప్రాంత కలెక్టర్, ఎస్‌పిలతో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడి సహాయక చర్యలపై ఆరా తీశారు. కొంతమంది అయ్యప్ప భక్తులతో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడి వారి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు.

మెరుగైన వైద్యం అందేలా చూడాలని సిఎం ఆదేశం

ఈ ప్రమాదంపై సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆరా తీశారు. సిఎంఒ అధికారులను అడిగి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. పతనంమిట్ట కలెక్టర్‌తో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు తీసుకుంటున్నట్టు సిఎంఒ అధికారులు సిఎంకు వివరించారు.

సిపిఎం దిగ్భ్రాంతి

ఈ ప్రమాదంపై సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు తక్షణం వైద్య సహాయం అందించి ఆదుకోవాలని కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులను కేరళకు పంపి వారికి మెరుగైన సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉక్కు సంకల్పం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో శర్మ, మాటూరి శ్రీనివాసరావు తదితరులు

'ఉక్కు సంకల్పం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రముఖ జర్నలిస్టు, కవి చౌశా ఉక్కు ఉద్యమంపై రాసిన 80 కవితలతో కూడిన 'ఉక్కు సంకల్పం' పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, కవి డాక్టర్ మాటూరి శ్రీనివాసరావు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంనాటికి 646వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-1 కార్మికులు కూర్చున్నారు. ఈ దీక్షా శిబిరంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎంవిఎస్.శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ప్రకటించిన నాటి నుంచి పోరాటాలు, దీక్షలతో కార్మికవర్గం ప్రతిఘటించడంతో ప్రభుత్వ అడుగులు తడబడుతున్నాయని తెలిపారు. ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేత పెరుగుతున్న కొద్దీ.. ప్రజలలో వ్యతిరేకత పెరిగి రాజకీయ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ అంశంగా మలిచే దిశగా కార్మికవర్గం ఆలోచించి ఆ కోణంలో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కవి డాక్టర్ మాటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ చౌశా కవితలతో కూడిన పుస్తకం ఉక్కు సంకల్ప బలాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వ విధానాలపై మేధావి వర్గం మౌనం వీడి ప్రశ్నించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, ఎం.రాజశేఖర్, నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాల ఉధృతి పెరగాలన్నారు. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు, సాహితీ స్రవంతి నాయకులు పాల్గొన్నారు.

ఆ కోల్ బ్లాక్‌ను 'అదానీ'కి అప్పగించొద్దు

- కేంద్రానికి మాజీ ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ

జార్ఖండ్ రాష్ట్రం హజారీబాగ్ జిల్లాలోని గొండల్‌పురా కోల్‌బ్లాక్‌ను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదానీ గ్రూపునకు అనుకూలంగా కేటాయించిందని విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ తెలిపారు. ఈ కేటాయింపు అటవీ హక్కుల చట్టం ఉల్లంఘన అవుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎఎల్ మీనా, గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి ఎకె ఝా, కేంద్ర కార్యదర్శులకు శనివారం ఆయన లేఖ రాశారు. దీనికి వ్యతిరేకంగా ఆదివాసీలతో సహా నిర్వాసితులైన స్థానిక సంఘాలు నిరసన తెలుపుతున్నాయని పేర్కొన్నారు. పీసా చట్టం-2021, అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006లోని విషయాలలో స్థానిక గ్రామసభల ముందస్తు చర్చ సమ్మతిని తప్పనిసరి చేసిందని తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అటువంటి చట్టబద్ధమైన ఆదేశాన్ని విస్మరించి వేలంపాటలతో ముందుకు సాగడం దురదృష్టకరమని తెలిపారు. విలువైన బొగ్గు వనరులను ప్రయివేటు కంపెనీలకు, స్థానిక సంఘాలకు, ప్రత్యేకించి ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆదానీ కంపెనీ ప్రాజెక్ట్ 513.18 హెక్టార్ల భూమిని మైనింగ్ చేస్తోందని, అందులో 200 హెక్టార్లకుపైగా అడవులు ఉన్నాయని తెలిపారు. స్థానిక గ్రామసభలకు నిర్ణయం తీసుకునేందుకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇది అటవీ (పరిరక్షణ) చట్టం, వన్యప్రాణుల రక్షణ చట్టం, జీవవైవిధ్య చట్టం, పర్యావరణ (రక్షణ) చట్టం వంటి అనేక చట్టాల ఉల్లంఘన అవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక, పర్యావరణ ప్రభావాలను బేరీజు వేసుకోకుండా బొగ్గు మంత్రిత్వ శాఖ అక్కడ గనుల తవ్వకాలకు దిగడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం ప్రారంభించే ముందు షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ (ఎన్‌సిఎస్‌టి)తో ముందస్తు సంప్రదింపులు జరపకపోవడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో గొండల్‌పురా బొగ్గు బ్లాకు, ఇతర అన్ని బొగ్గు బ్లాకులకు సంబంధించి ఇచ్చిన మైనింగ్ లైసెన్సులను రద్దు చేయాలని, ఆదివాసీల ఆందోళనలను గౌరవించాలని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

సర్పంచ్‌ల పరిధిలోకి సచివాలయాలు, వలంటీర్లు

- ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయాలను, వలంటీర్లను గ్రామపంచాయతీలలో విలీనం చేసి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ డిమాండ్ చేసింది. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో శుక్ర, శనివారాల్లో ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఈ మేరకు పలు తీర్మానాలు చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వీటి పరిష్కారం కోసం ఆందోళనలను చేపట్టాలని తీర్మానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా విశాఖపట్నం జిల్లా గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఎన్నికయ్యారు. సమావేశం వివరాలను రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డితో కలిసి రాజేంద్ర ప్రసాద్ శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో రాజ్యాంగ సవరణ 73, 74కు వ్యతిరేకంగా గ్రామ పంచాయితీల అధికారాలను సర్పంచ్‌లకు కాకుండా గ్రామ సచివాలయాలకు, వలంటీర్లకు కట్టపెట్టడం సరైందికాదని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచుల కంటే తాత్కాలిక ఉద్యోగులయిన వలంటీర్లకే ఎక్కువ అధికారాలు ఉండటం సహేతకం కాదన్నారు. సచివాలయాలను, వలంటీర్లను గ్రామపంచాయతీల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పనులను, నిధులను పంచాయతీల పరిధిలోకి తీసుకురావాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 1984 నుంచి మైనర్ గ్రామ పంచాయతీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనర్ పంచాయతీలకున్న రూ.6 వేల కోట్ల బకాయిలను తక్షణం ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధమే!

మొదటి పేజీ తరువాయి

సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. తనపై రాయితో దాడి జరిగితే పూలల్లో రాళ్లు వచ్చాయని పోలీసులు చెప్పారని అన్నారు. పూలల్లోనే బాంబులు కూడా వస్తాయమోనని వ్యాఖ్యానించారు. తన ప్రాణాలైనా ఇస్తానని, రాష్ట్రాన్ని నాశనం కానివ్వనని చెప్పారు. తమ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులను వదిలేది లేదన్నారు. చట్ట ప్రకారం అధికారులు పనిచేస్తూ ప్రజలకు మద్దతుగా ఉండాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఓడిపోతే ఈ రాష్ట్రాన్ని కాపాడే శక్తి ఎవరికీ ఉండదన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభకు వెళ్తానని అన్నానని, అలాగే వెళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, పితాని సత్యనారాయణ, కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

161 స్థానాల్లో గెలుస్తాం : అచ్చెన్నాయుడు

రానున్న ఎన్నికల్లో 161 స్థానాల్లో గెలుస్తామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన టిడిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. శ్రీకాకుళంలో మొదలైన ప్రభుత్వ వ్యతిరేక తిరుగబాటు మహానాడుతో ఉధృతమై కర్నూలు జిల్లా మీదగా కొనసాగుతోందని తెలిపారు. అతి విశ్వాసం పక్కన పెట్టి 18 మాసాలు కష్టపడి పనిచేద్దామని పిలుపునిచ్చారు. వైసిపి నేతలు ప్రతి జిల్లాలో దోపిడీకి పాల్పడుతున్నారని, వాటిని బయటపెడితే ఆ పార్టీ నేతలు జైలుకెళ్లక తప్పదని ఆ పార్టీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు చెప్పారు. వైసిపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు అందరి సాయం తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు కె వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ సమావేశంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, కె రామ్మోహన్నాయుడు, వైవిబి రాజేంద్రప్రసాద్, నిమ్మల రామానాయుడు, అశోక్ బాబు, శిష్టా లోహిత్, చెంగల రాయుడు తదితరులు ప్రసంగించారు.

రోశయ్య కాంస్య విగ్రహ ఏర్పాటుకు రూ.10 లక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు జీఓ ఆర్‌టి నెంబరు 2115 ని రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. విగ్రహాన్ని రోశయ్య స్వగ్రామమైన బాపట్ల జిల్లా వేమూరులో త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE DISTRICT AND SESSIONS JUDGE.
AT: SIDDIPET.
E.A. No. 34 OF 2022.
In
E.P.No. 44 OF 2019.

Between:
Y. Suresh Babu and another.
.... Decree Holder/ Plaintiff
AND
S.V. Krishna Rao, S.Padma and others
....J.D.Rs / Defendents

To,
Smt. Potluri Vijaya, D/o late S.V. Krishna Rao, W/o P.S.P.R.V. Prasad, Flat No. B-102, Sri SaiKrishna Apartments, Beside Saibaba Temple, Near Mary Stella College, **Vijayawada -520008,** Krishna District, Andhra Pradesh.
.... **AS J.D.R.8.**

To,
Smt. Kantamaneni Rajani, D/o late S.V. Krishna Rao, W/o K. Prasad, Plot No. 42, Bolineni Residency, Hasthinapuri Colony, SainikPuri, **Secundrabad-500094,** Telangana.
.... **as J.D.R.9.**

Please take notice that, **Y. Suresh Babu** S/o. late Y.Ankineedu,and another, filed an Execution Petition, E.P.44 of 2019, for execution of Judgement and Decree passed by the Hon'ble VI Addl.District and Sessions Judge, Siddipet in O.S. 2 of 2013, on 20/12/2016. The E.P. against the J.D.Rs, is on the file of the Hon'ble Principal District and Sessions Judge, Siddipet.

As L.Rs of deceased J.D.R.1, late S.V. Krishna Rao, Notices were sent to you by the Hon'ble Court, but you are evading receiving notices in the above case. On 09/11/2022, the Hon'ble **Court** was Pleased to order Public Notice in the news paper to secure your presence before the Hon'ble Court on 02/12/2022 at 10-30 am. Hence, please take notice that you are hereby required either to appear in Person or through Counsel on 02/12/2022 at 10-30 am before the Hon'ble Court, failing which the matter will be determined, on the material available on records.

(By the Order of the Hon'ble Court)

S.CHENNA KESAVA SINGH,
Advocate,
Dheeraj Law Associates,
C-62, Road No.16, **HUDA Colony, Saroornagar, R.R.District -35.**
State Telangana
Mobile: 9293731773.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE DISTRICT AND SESSIONS JUDGE.
AT: SIDDIPET.
E.A. No. 33 OF 2022.
In
E.P.No. 10 OF 2019.

Between:
Nalluri Sudheer Babu
.... Decree Holder/ Plaintiff
AND
S.V. Krishna Rao, S.Padma and others
....J.D.Rs / Defendents

To,
Smt. Potluri Vijaya, D/o late S.V. Krishna Rao, W/o P.S.P.R.V. Prasad, Flat No. B-102, Sri SaiKrishna Apartments, Beside Saibaba Temple, Near Mary Stella College, **Vijayawada -520008,** Krishna District, Andhra Pradesh.
.... **AS J.D.R.11.**

To,
Smt. Kantamaneni Rajani, D/o late S.V. Krishna Rao, W/o K. Prasad, Plot No. 42, Bolineni Residency, Hasthinapuri Colony, SainikPuri, **Secundrabad-500094,** Telangana.
.... **as J.D.R.12.**

Please take notice that, **N. Sudheer Babu** S/o Ramachandriah, filed an Execution Petition, E.P.10 of 2019, for execution of Judgement and Decree passed by the Hon'ble VI Addl.District and Sessions Judge, Siddipet, in O.S. **7 of 2009, on 20/12/2016. The E.P.** against the J.D.Rs, is on the file of the Hon'ble Principal District and Sessions judge, Siddipet.

As L.Rs of deceased J.D.R.1, late S.V. Krishna Rao, Notices were sent to you by the Hon'ble Court, but you are evading receiving notices in the above case. On 09/11/2022, the Hon'ble **Court** was Pleased to order Public Notice in the news paper to secure your presence before the Hon'ble Court on 02/12/2022 at 10-30 am. Hence, please take notice that you are hereby required either to appear in Person or through Counsel on 02/12/2022 at 10-30 am before the Hon'ble Court, failing which the matter will be determined, on the material available on records.

(By the Order of the Hon'ble Court)

S.CHENNA KESAVA SINGH,
Advocate,
Dheeraj Law Associates,
C-62, Road No.16, **HUDA Colony, Saroornagar, R.R.District -35.**
State Telangana
Mobile: 9293731773.

'గుండ్లకమ్మ' మరమ్మతుల్లో తీవ్ర జాప్యం

- ఇప్పటికే 15 టిఎంసిల నీరు సముద్రం పాలు
- 80 వేల ఎకరాలకు సాగునీటిపై రైతుల ఆశలు గల్లంతు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రెండు నెలల క్రితం దెబ్బతిన్న గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్ల మరమ్మతులు చేపట్టడంలో ఇరిగేషన్ అధికారులు ఇప్పటికీ సఫలీకృతం కాలేకపోయారు. తాత్కాలికంగా చేపట్టిన చర్యలు ఫలితాలను ఇవ్వలేదు. అధికారులు ఈ ప్రాజెక్టు నిర్వహణ పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని చర్చ రెండ్రోజుల క్రితం జరిగిన జడ్‌పి సమావేశంలోనూ సాగింది. పాలకపక్ష ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. గేట్లు మరమ్మతులు డిసెంబరు 15 నాటికి పూర్తి చేస్తామని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. డిసెంబరులోపే సాగునీటి అవసరం ఉంటుంది. జనవరి తర్వాత పంటలకు నీరు పెద్దగా అవసరం ఉండదు. గుండ్లకమ్మ రిజర్వాయర్ వద్ద దెబ్బతిన్న మూడు గేట్ల నుంచీ నీరు వృథాగాపోతోంది. ఎగువన వర్షాలు కురిస్తే రిజర్వాయర్‌కు నీరు చేరి నిండుతోంది. గేట్లు దెబ్బతిని లీకేజీ వల్ల నిల్వకు పూర్తి స్థాయిలో అవకాశం లేకుండా పోయింది. నీరు సముద్రం పాలవుతోంది. ఈ రిజర్వాయర్ కింద ఖరీఫ్, రబీలో 80 వేల ఎకరాలకు సాగు నీరు ప్రశ్నార్థకమైంది. పొగాకు, మిర్చి, పత్తి, కూరగాయల సాగుకు నీరు అవసరం. పొగాకు సాగు కీలకంగా గుండ్లకమ్మ నీటిపైనే ఆధారపడి ఉంది.

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు నుంచి వృథాగాపోతున్న నీరు

యుద్ధప్రాతిపదికన చర్యలు పూజ్యం

వర్షాలకు రిజర్వాయర్ నిండింది. దీంతో, ఒక గేటు కొట్టుకుపోయింది. దీన్ని మరమ్మతులు చేపట్టాలని చూసినా కష్టంగా మారింది. మరో రెండు గేట్లు కూడా దెబ్బతిన్నాయి. లీకేజీలు పెరిగాయి. నిరంతరం జరుగుతూనేపోతోంది. ప్రస్తుతం పది గేట్ల వరకూ దెబ్బతిన్నట్లు గుర్తించారు. వాటిని కదిలిస్తే ప్రమాదమే. నిర్వహణ దారావు వదిలేస్తే నుంచి గాలికి వదిలేశారు. కొన్ని గేట్ల మరమ్మతులకు నిధుల అవసరమని అధికారులు గుర్తించారు. కోటి రూపాయలు కావాలని ప్రభుత్వానికి నివేదించారు. నిధుల విడుదలలో జాప్యం జరిగింది. ఈలోపు గత ఆగస్టు 31న మూడో నెంబరు గేటు విరిగిపోయింది. నీటిని నిలిపే చర్యలు ఫలించలేదు. దీంతో, అప్పటికే రిజర్వాయర్‌లో ఉన్న మూడు టిఎంసిల నీటిని దిగువకు వదిలేశారు. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు ఈ ప్రాజెక్టును సందర్శించారు. వెంటనే మరమ్మతులు చేపట్టి సాగర్ నీటితో నింపి రైతులకు నీరిస్తామని ప్రకటించారు. ఇప్పటికీ మరమ్మతులు ఓ కొలిక్కిరాలేదు.

ఇప్పటికే 15 టిఎంసిల నీరు సముద్రం పాలు

గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి ఇప్పటికే 15 టిఎంసిల నీరు సముద్రం పాలైంది. ఎగువ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు లీకేజీ ద్వారా వెళ్లిపోతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.76 టిఎంసిల నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నిల్వ మట్టం 3.8 టిఎంసిలు. ప్రస్తుతం నీరు కాలువలకు పూర్తిగా అందే పరిస్థితి లేదు. 200 క్యూసెక్కుల నీరు కాలువలకు పోతున్నాయి. పొలాలకు అందడం లేదు. ఇప్పట్లో గేట్ల మరమ్మతులు పూర్తయ్యే పరిస్థితి లేదు. రిజర్వాయర్‌లో నీరు లేకపోతేనే వాటిని మరమ్మతులు చేపట్టడానికి వీలుంటుందని అధికారులు చెప్తున్నారు. ఉన్న నీటిని వదిలేస్తే ఇంకా నష్టం పెరుగుతుంది. పోయినవరకూ పోయినా మిగిలినవైనా ఉంటాయని రైతులు చెబుతున్నారు.

వచ్చే నెల 15 నాటికి మరమ్మతులు కొలిక్కి

వచ్చే నెల 15నాటికి గేట్ల మరమ్మతులు పూర్తి చేస్తామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. జనవరి నాటికి గేట్లకు తాత్కాలిక చర్యలతో మూడు టిఎంసిల నీటిని నిల్వ చేసే మార్గాలు చూస్తామని అంటున్నారు. జడ్‌పి సమావేశంలో నీరు అధికారులు ఇదే సమాధానం చెప్పారు. అయితే, డిసెంబరు నాటికి ఎలా పూర్తి చేస్తారనేదీ స్పష్టత లేదు. ప్రస్తుతం మూడో గేటుకు తాత్కాలికంగా తయారు చేసిన డమ్మీ గేట్లను అడ్డంగా పెట్టారు. వాటి నుంచి కూడా నీరు లీక్ అవుతోంది. రబీలో పంటల సాగు మొదలైంది. పొగాకు నాట్లు వేస్తున్నారు. నీటి అవసరం ఇప్పటి నుంచే ఉంది. ఈ నెలాఖరు నుంచీ తోటలకు నీరు పెట్టాలి. పత్తి, మిర్చి తోటలకూ నీటి అవసరం ఇప్పటికే వచ్చింది. మరో నెల రోజులు నీరు లేకుంటే ఎలా అన్నదే ప్రశ్న. ఎంత మేరకు సాగు నీటిని అందిస్తారనేదీ ఇరిగేషన్ అధికారులపైనే ఆధారపడి ఉంది.

మహిళల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు

- శ్రామిక మహిళా సంఘం సదస్సులో ఎస్.పుణ్యవతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మహిళల హక్కులు, భద్రత, రక్షణ కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకునేలా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందని సిఐటియు జాతీయ నాయకురాలు ఎస్.పుణ్యవతి పిలుపునిచ్చారు. అనంతపురంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో శ్రామిక మహిళా సంఘం జిల్లా సదస్సు శనివారం జరిగింది. శ్రామిక మహిళా సంఘం నాయకురాలు శకుంతల అధ్యక్షతన జరిగిన సదస్సును సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పుణ్యవతి హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తోన్నా మహిళలపై హింస, హత్యలు, అత్యాచారాలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మృగాళ్ల ఆకృత్యాలకు విద్యావంతులైన మహిళలు సైతం హింసకు గురవుతుండడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. మహిళల హక్కులను అమలు చేయడంలో పాలకులు వివక్ష చూపడం అన్యాయమన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, తదితర రంగాల్లో పని చేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హింస రహిత సమాజం నిర్మాణం నినాదంతో ఈ నెల 27న జిల్లా కేంద్రాలు, డిసెంబర్ 10న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ రంగంలో 70 శాతం మంది మహిళలు పని చేస్తున్నారని, వీరిందరికీ ప్రభుత్వాలు అండగా ఉండాలన్నారు.

మహిళలు చేసే పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.సావిత్రి, సిఐటియు నేతలు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా సంఘం జిల్లా సదస్సులో ప్రసంగిస్తున్న పుణ్యవతి

అధ్యాపకురాలికి పరామర్శ

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో మూడు రోజుల క్రితం భర్త చేతిలో తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతున్న అధ్యాపకురాలు సుమంగళిని ఐద్వా జాతీయ నాయకురాలు పుణ్యవతి, రాష్ట్ర నాయకురాలు వి.సావిత్రి తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దాడి చేసిన సుమంగళి భర్త పరేష్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి

- సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆక్వా రంగ సంక్షోభానికి కారణం ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యుత్తు రాయితీ, దాణా రేట్లు తగ్గేలా చర్యలు, రొయ్యలకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సిఎంకు ఆయన శనివారం నాడు లేఖ రాశారు. ఆక్వాలో ప్రథమ స్థానంలోని రాష్ట్రం 'మీ పాలనలో ఆక్వా హాలిడే' దిశగా సాగుతోందని సిఎంను ఉద్దేశించి ఆయన పేర్కొన్నారు. ఆక్వా అసోసియేషన్ల పేరుతో ప్రకటనలు, కమిటీలు ఆక్వా సంక్షోభాన్ని పరిష్కరించలేవన్నారు. ఆక్వా పరిశ్రమకు విద్యుత్తు యూనిట్‌కు రూ.1.50కే ఇస్తామన్న హామీని..వైసిపి అధికారంలోకి వచ్చాక విస్మరించారని తెలిపారు. వ్యాధి నివారణ మందుల ధరలు బాగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 10 ఎకరాల్లోపు చెరువుల్లో రొయ్యలు పెంచే రైతులకే విద్యుత్తు రాయితీ వర్తించేలా జిఒ ఇవ్వడం, అది కూడా ఆక్వా కల్చర్ అభివృద్ధి ప్రాధికార సంస్థ కింద నమోదు చేసుకున్నవాటికే వర్తింపజేయడం వంటి నిర్ణయాల వల్ల ఆక్వా రంగ ప్రస్తుత దుస్థితికి కారణమని లోకేష్ లేఖలో తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆక్వా రైతులందరికీ యూనిట్ విద్యుత్తును రూ.1.50కే ఇవ్వాలని కోరారు. నాణ్యమైన రొయ్య పిల్లల్ని సరఫరా చేయాలని, దాణా రేట్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి రొయ్యలకి మద్దతు ధర ప్రకటించాలని కోరారు.

పోరాటాలతో ఎల్ఐసిని కాపాడుకుందాం

- ఎఐఐఇఎ జాతీయ కోశాధికారి రవి

ప్రజాశక్తి - అనకాపల్లి

ప్రభుత్వ రంగ సంస్థల్లో బలమైన సంస్థగా ఉన్న ఎల్ఐసిని పోరాటాలతో కాపాడుకోవాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) జాతీయ కోశాధికారి బిఎస్.రవి పిలుపు నిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) విశాఖపట్నం డివిజన్ 48వ మహాసభ అనకాపల్లిలోని గవరపాలెం వద్దగల కర్రి రమేష్ ఫంక్షన్ హాల్‌లో ఎన్.రమణాచలం ప్రాంగణంలో శనివారం జరిగింది. తొలుత ఐసిఇయు డివిజన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహా సభలో బిఎస్.రవి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి కీలకపాత్ర పోషిస్తోందన్నారు. గత రెండు త్రైమాసికాల్లో అత్యధిక లాభాలు గడించిందని తెలిపారు. అటువంటి ప్రభుత్వ రంగ సంస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి ప్రయివేటుకు అప్పగించేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. అందులో భాగంగానే 3.5 శాతం వాటాలను డిజెన్వెస్ట్‌మెంట్‌కు పెట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 40 ఏళ్లుగా పనిచేస్తున్న వారికి పింఛను ఇచ్చేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వం కేవలం ఐదు సంవత్సరాలపాటు ఎంపి, ఎమ్మెల్యే పదవిలో ఉన్నవారికి జీవితాంతం పింఛను ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని అక్రమంగా జైలుకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టివిఎన్ఎస్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎల్ఐసికి మూల స్తంభాలుగా ఉన్న ఏజెంట్లు కట్టించే ప్రీమియంపై కేంద్రం జిఎస్‌టి విధించడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఎల్ఐసిని ప్రయివేటుపరం చేసేందుకు జరుగుతున్న కుట్రలను పోరాటాలతో తిప్పికొట్టాలన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడేందుకు, ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఎమ్మెల్సీగా తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. సంఘం వార్షిక నివేదికను ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ ప్రవేశపెట్టారు. నాయకులు వై.వెంకటరావు, గోవిందరాజులు, ఎంవి.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఐఐఇఎ జాతీయ కోశాధికారి రవి

టిడ్కో గృహాల అప్పగింతలో తీవ్ర నిర్లక్ష్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

టిడ్కో గృహాల అప్పగింతలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, అధికారం చేపట్టి మూడున్నర ఏళ్లు గడిచినా మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. గుంటూరు జిల్లా తుళ్లూరులో టిడ్కో గృహ సముదాయాలను, మౌలిక వసతులను సిపిఐ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. టిడ్కో గృహాల వద్ద విద్యుత్, నీరు, రోడ్లు, డ్రెయినేజీ, మౌలిక వసతుల కల్పన యుద్ధ ప్రాతిపదికన జరగాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తేనే గృహాలు నివాసయోగ్యంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 5వ తేదీ నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సెంటు స్థలంలో ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు రూ.1.80 లక్షలు సరిపోవని, రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు సెంట్ల స్థలం ఇస్తే ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం రైతు దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రానున్న ఎన్నికలలో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని, అందుకోసమే మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారని రామకృష్ణ విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సష్టించినా అమరావతి రాష్ట్ర రాజధానిగా కొనసాగుతుందని తెలిపారు.

పేటియం షేర్లకు గడ్డుకాలం

- వారంలో 15 శాతం మేర పతనం
- పరేషాన్‌లో ఇన్వెస్టర్లు

హైదరాబాద్ : శేఖర్ శర్మ నేతృత్వంలో కొనసాగిస్తున్న డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ షేర్లు నేల చూపులు చూస్తున్నాయి. ఈ కంపెనీ షేర్ విలువ వరుసగా పడిపోతుండటంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు లబోదిబోమంటున్నారు. నవంబర్ 18తో ముగిసిన వారంలో పేటియం షేర్ ఏకంగా 15.50 శాతం లేదా రూ.100.25 పతనమై రూ.546.40 వద్ద ముగిసింది. నవంబర్ 17న ఒక్క సెషన్‌లోనే 10 శాతం పైగా నష్టపోయింది. పేటియంలోని 4.5 శాతం వాటాకు సమానమయ్యే 2.95 కోట్ల షేర్లను సాఫ్ట్ బ్యాంక్ విక్రయించనున్నట్లు రిపోర్టులు వస్తున్నాయి. అదే జరిగితే పేటియం మాతృసంస్థకు భారీ దెబ్బ తగిలే అవకాశం ఉంది. గడిచిన వారంలో ఓ దశలో రూ.535 కనిష్టానికి పడిపోయింది.

గతేడాది నవంబర్‌లో ఐపిఒ లిస్టింగ్ సమయంలో పేటియం షేర్ రూ.2,150గా ఉంది. ఆ తర్వాత కాలంలో ఈ సూచీ ఎప్పుడూ పెద్దగా కోలుకున్నట్లు కనిపించడం లేదు. అనేక ఒత్తిడీలను ఎదుర్కొంటూ శుక్రవారం ముగింపు ధర రూ.546.40కు పడిపోయింది. వరుస పతనంతో ఐపిఒ సమయంలో స్టాక్స్ కొనుగోలు చేసిన మదుపర్లు లబోదిబో మంటున్నారు. తమ రిటర్న్లు ఇప్పట్లో వచ్చేలా లేవని భావిస్తున్నారు.



ఇతర టెక్ షేర్ల దిగాలు..

గతేడాది మార్కెట్ల ఊపులో ఐపిఒకు వచ్చిన టెక్ స్టార్టప్‌లు పేటియం సహ జొమాటో, నైకా, పాలసీ బజార్ షేర్లు ఒత్తిడిలోనే కొనసాగుతున్నాయి. లిస్టింగ్ నాటి ధరలతో పోల్చితే మదుపర్లకు నష్టాలనే మిగిల్చాయి. ఈ సంస్థల ఐపిఒలు లిస్టయిన 16 నెలల్లో మదుపర్లకు దాదాపు రూ.1.50 లక్షల కోట్ల నష్టాన్ని మిగిల్చాయని మార్కెట్ గణాంకాల అంచనా. జొమాటోలో ప్రారంభ పెట్టుబడులు చేసిన ఉబర్ టెక్నాలజీస్ వాటాను ఉపసంహరించుకోవడంతో ఈ షేరు రూ.67 స్థాయికి పడిపోయింది. బ్యూటీ ఉత్పత్తుల ఇ-రిటైలింగ్ చేసే నైకా షేరు కేవలం 15 రోజుల్లోనే 30 శాతం వరకూ నష్టపోయింది. పాలసీ బజార్ పేరెంట్ కంపెనీ పిబి ఫిన్‌టెక్ పరిస్థితి అలాగే ఉంది. గరిష్ట స్థాయిల నుంచి 70 శాతం విలువ కోల్పోయింది. లాజిస్టిక్ డెలివరీ షేర్ నాలుగు మాసాల్లో 50 శాతం మేర పడిపోయింది. ఈ పరిణామాలు స్టార్టప్ టెక్ కంపెనీలపై ఉన్న ఒత్తిడిని స్పష్టం చేస్తున్నాయి.

'మార్గదర్శి' అక్రమాలపై కమిటీ వేయాలి : ఉండవల్లి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'మార్గదర్శి' సంస్థలో జరుగుతోన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిగ్గు తేల్చడానికి విశ్రాంత న్యాయమూర్తితో కమిటీ వేయాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మార్గదర్శి' అక్రమాలకు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వం కోరితే ఇస్తానని చెప్పారు.

ఈ వ్యవహారంపై రిటైర్డ్ న్యాయమూర్తులు ఎన్‌వి రమణ, జాస్తి చలమేశ్వర్, నాగేశ్వర్‌తో కమిటీ వేయాలని ఆయన సూచించారు. చిట్ ఫండ్స్ సంస్థ తనిఖీల్లో లభించిన రికార్డులను చట్ట ప్రకారం వీలైతే తన పరిశీలనకు ఇవ్వాలని కోరారు. ఈ నెల 28న సుప్రీంకోర్టులో ఎపి పునర్విభజన కేసు, డిసెంబర్ 2న మార్గదర్శి కేసు విచారణకు ఉందని తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. **eT-HQ-WAT-30-2022, తేదీ: 16.11.2022**

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలో సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/సౌత్ వాల్తేరు సెక్షన్ నందు రైల్వే సిబ్బంది క్వార్టర్స్‌లోని అత్యవసర మరమ్మతులు మరియు మిసిలేనియస్ పనులకు 30.06.2023 కాలం ముగిసే వరకు హాజరగుట.
సుమారు పని విలువ: ₹ 55,21,238.07, **బయానా:** ₹ 1,10,400/-, పని పూర్తి చేయు కాలం: 07 (ఏడు) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.12.2022న 1330 గంటలకు
పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు అన్నియూ ఎలాంటి పరిశీలన లేకుండానే తప్పక తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు **http://www.ireps.gov.in** వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు
PR-719/N/22-23

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు,టిఎస్ఆర్‌టిసి కంప్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్,కోటి, హైదరాబాద్-500095, ఫోన్: 040-24651352/1325, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్వాధీనత ప్రకటన
రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)
A/c No: WCTL: 39363767433, & GECL: 40538426031

ఏదైతే
దిగువసంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువగల సెక్షన్ 13 (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ డిమాండ్ నోటీసు తేదీ: 31.05.2022 పిలువ బడుతున్న రుణగ్రహీత/హామీదారు: 1) మెసెర్స్. ఫార్మట్ ఇన్‌ఫ్రా ప్రొడక్ట్స్, పాట్నర్ ద్వారా ప్రాతినిధ్యం. శ్రీ. నెక్కలపుడి రామకృష్ణరావు, తండ్రి. నెక్కలపుడి వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి. నెక్కలపుడి అన్నపూర్ణ, భర్త. నెక్కలపుడి రామకృష్ణ రావు, ఇరువురి నివాసం: ఫ్లాట్ నం.1904, ఎల్‌హెచ్-15, లాన్కో హిల్స్, మణికొండ, హైదరాబాద్ (టిఎస్), పిన్: 500089, 3) శ్రీ. నెక్కలపుడి వెంకటేశ్వరరావు, తండ్రి. పెద్ద వెంకట రామయ్య, డో.నం.1-1-54/4, సుబ్రమణ్య నగర్, కప్రా, సికింద్రాబాద్-(టి.ఎస్.)-500062. ఇక్కడ కూడా: డో.నం.32-35-41, జమిందార్ వీధి, మాచవరం జాగిర్, విజయవాడ టౌన్, కృష్ణాజిల్లా (ఎపి) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి రూ.70,77,533.00/- (డెబ్బై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) 31.05.2022 నాటికి + భవిష్యత్తు వడ్డీ, కాంట్రాక్టువల్ రేట్‌తో అందులో ఇన్సిడెంటల్ ఖర్చులు, ఖర్చులు మొదలనవి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలెను.
రుణగ్రహీత మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, ప్రత్యేకంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువసంతకందారుడు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువ గల చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలతో క్రింద వివరించిన ఆస్తులను 19 నవంబర్, 2022 నాడు స్వాధీనపరుచుకున్నారు.
రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకం తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఏవిధమైన వ్యవహారాలు జరపరాదని హెచ్చరిస్తున్నారు. మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవహారాలకు లోబడి ఉంటుంది. మొత్తం రూ.75,98,809.00/- (డెబ్బై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 18.11.2022 మరియు భవిష్యత్తు 19.11.2022 నుండి దానిపై వడ్డీ, ఖర్చులు, మొదలైనవి.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించిన సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనల ఏర్పాటుపై రుణగ్రహీతల యొక్క శ్రద్ధని ఆహ్వానించడమైనది

స్థిరాస్తి వివరణ :
కృష్ణాజిల్లా, సబ్ రిజిస్ట్రార్ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్ గుణదల, తేది 15.02.2000న శ్రీ. నెక్కలపుడి వెంకటేశ్వరరావు, తండ్రి. పెద్ద వెంకట రామయ్యకి చెందిన వైడ్ డాక్.నం.303/2000, విజయవాడ, గులాబి తోట, జాగిర్ మాచవరం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ప్లాట్ నం.7లో కలిగి ఉన్న కొలిచే ఏరియా యొక్క 178.78 చ.గజాలు. లేదా 149.48 చ.మీటర్లు. సైట్‌తో అందులో ఎసిసి రూఫ్డ్ షెడ్ సదరు సైట్ కవర్‌చేయబడిన ఎన్‌టిఎస్ నం.37పి, బ్లాక్ నం.9, డో.నం.24-29-222/9బి మరియు క్రింది విధమైన కట్టుదిట్టమైన: తూర్పు: శ్రీ. పెండ్యాల నాగేశ్వరరావు 45.3 అడుగుల వెడల్పు పాత్‌వే, పడమర: 40 అడుగుల వెడల్పు, 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: శ్రీమతి. ఎ. శేషారత్నంకు చెందిన ప్లాట్ 37.9 అడుగుల వెడల్పు, ఉత్తరం: శ్రీ. పెండ్యాల నాగేశ్వరరావు 37.9 అడుగుల వెడల్పు పాత్‌వే.

తేది: 19.11.2022 ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఐ, ఎస్ఎఆర్‌బి, కోటి.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి
ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన **ఇ-వేలం అమ్మకం ప్రకటన,** రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి (ఫోన్: 99852 02444)** అధీకృత అధికారిచే **25.02.2019 & 05.07.2022 తేదీలలో నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **తేది.08.12.2022** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఐటమ్ నెం.ఎ: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) మెస్సర్స్ ఆదిత్య కాటన్ కార్పొరేషన్, యజమాని: శ్రీ వెంకట సత్యనారాయణ కొత్తమాసు, నెం.64/1, మహాలక్ష్మిపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **(2) శ్రీ వెంకట సత్యనారాయణ కొత్తమాసు, తండ్రి: శ్రీ చిన్న సుబ్బయ్య, (3) శ్రీమతి కొత్తమాసు రత్నాల శారద, భర్త: శ్రీ వెంకట సత్యనారాయణ కొత్తమాసు,** నెం.2, 3ల నివాసం: ఫ్లాట్ నెం.402, డి.నెం.16-24-20, శ్రీ లక్ష్మి గణపతి టవర్స్, పాత గుంటూరు-522003. **సింబాలిక్ స్వాధీనత తేది:** 25.02.2019.
బకాయి మొత్తం: PIOD A/c 2557000700086401 క్రింద **రూ.3,37,68,252.19 (అక్షరాల మూడు కోట్ల ముప్పైఏడు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు మాత్రమే)** 01-11-2022 తేదీనుండి భవిష్యవడ్డీ.
ఆస్తి యొక్క వివరము: గుంటూరు, అగ్రహారం ఎక్స్‌టెన్షన్, చైతన్య నగర్, 7వ లైను, సమీప డోర్ నెం.26-39-135ఎ/7, నల్లపాడు, డి.నెం.116/ఎ నందు **శ్రీ వెంకట సత్యనారాయణ కొత్తమాసుకు చెందిన** 246.66 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.40 ఖాళీ నివాస స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** కె.పద్మావతి యొక్క ఆస్తి; **పడమర:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** యస్‌కె.నాగుల్‌మీరా యొక్క ఆస్తి; **దక్షిణం:** సిహెచ్.శకుంతల యొక్క ఆస్తి.
రిజర్వుధర : రూ.63,52,900/- (అక్షరాల అరవైమూడు లక్షల యాభైరెండు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.6,35,290/- (అక్షరాల ఆరు లక్షల ముప్పైఐదు వేల రెండు వందల తొంభై రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.బి: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) మెస్సర్స్ శ్రీ రామా సీడ్స్ ఏజెన్సీస్ తరపున యజమాని: శ్రీ సంగం శ్రీనివాసరెడ్డి, చిరునామా: డి.నెం.11-4-160, మెయిన్‌రోడ్డు, రాజగారి తోట, వార్డు నెం-10, గుంటూరు-522001. **(2) శ్రీ సంగం శ్రీనివాసరెడ్డి, తండ్రి: శ్రీ పుట్టా రెడ్డి,** చిరునామా: డి.నెం.1-141, బొడ్డురాయి సెంటర్, గోరంట్ల, గుంటూరు-522034. **(3) శ్రీమతి సంగం మల్లేశ్వరి దేవి, భర్త: శ్రీ సంగం శ్రీనివాసరెడ్డి,** చిరునామా: డి.నెం.1-141, బొడ్డురాయి సెంటర్, గోరంట్ల, గుంటూరు-522034. **సింబాలిక్ స్వాధీనత తేది:** 05.07.2022.
బకాయి మొత్తం: PSOD A/c No.2557000600478801 క్రింద **రూ.1,55,36,313.36 (అక్షరాల ఒక కోటి యాభైఐదు లక్షల ముప్పైఆరు వేల మూడు వందల పదమూడు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)** 01-11-2022 తేదీనుండి భవిష్యవడ్డీ.
ఆస్తి యొక్క వివరములు: 1) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గోరంట్ల గ్రామపంచాయతీ లిమిట్స్, గోరంట్ల గ్రామ డి.నెం.425 నందు **శ్రీ సంగం శ్రీనివాసరెడ్డికి చెందిన** (య॥ 2.03 సెం॥లలో య॥ 0.88½ సెం॥) దక్షిణంవైపున 193 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.8 స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.7; **పడమర:** ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** ప్లాట్ నెం.8 లో ఉత్తరంవైపున స్థలము.
రిజర్వుధర : రూ.25,00,000/- (అక్షరాల ఇరవైఐదు లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

2) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గోరంట్ల గ్రామపంచాయతీ లిమిట్స్, గోరంట్ల గ్రామ పంచాయతీ, డి.నెం.435 నందు **శ్రీ సంగం శ్రీనివాసరెడ్డికి చెందిన** (252 చ॥గ॥లలో) 136 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో డోర్ నెం.1-141 కలిగిన ఆర్.సి.సి.డాబా ఇల్లు రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** సింగం అనసూర్యమ్మ యొక్క ఆస్తి; **దక్షిణం:** పంచాయతీ బజారు; **పడమర:** సంగం పాములరెడ్డి యొక్క ఇంటి స్థలము; **ఉత్తరం:** సంగం నిర్మల యొక్క ఆస్తి.
రిజర్వుధర : రూ.30,00,000/- (అక్షరాల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రమే)

3) గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గోరంట్ల గ్రామపంచాయతీ లిమిట్స్, గోరంట్ల గ్రామ పంచాయతీ, డి.నెం.425 నందు **శ్రీ సంగం శ్రీనివాసరెడ్డికి చెందిన** 305 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** సంగం కేశవరెడ్డి యొక్క స్థలము; **దక్షిణం:** సంగం పాములరెడ్డి యొక్క స్థలము; **పడమర:** కాసు శ్రీనివాసరెడ్డి యొక్క ఇంటి స్థలము; **ఉత్తరం:** 20 అ॥ వెడల్పుగల బజారు.
రిజర్వుధర : రూ.39,00,000/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.3,90,000/- (అక్షరాల మూడు లక్షల తొంభైవేల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి. **ఇ-వేలము 08.12.2022 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 07.12.2022న) ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure,** 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: **040-23736405**, mobile **8142000061/66**, Email: **subbarao@bankauctions.in** and **info@bankauctions.in** నుండి పొందవచ్చును.

తేది: 18-11-2022 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.18/2022-23/SE(WS&S)/EE-II(WSM)/DB, Dt:17-11-2022
Name of the work : Annual Maintenance of bulk water system including Instrumentation, Automation and SCADA system of GVMC for one year (12 months from the date of LOA) October-2022 to September-2023 (from the date of LOA).
Tender Downloading Starting Date: 18-11-2022
Tender Closing Date: 03-12-2022
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
EE-II(WSM) - Cell No.9948078503
SE(WS&S) - Cell No.9948095519
SE(WSM&S)

SAINIK SCHOOL KALIKIRI, ANNAMAYYA DIST (AP)
(under the aegis of Sainik School Society, MoD, Govt of India)
PUBLIC NOTICE
It is hereby informed that the sole official website of Sainik School Kalikiri, Dist Annamayya, Andhra Pradesh – 517 234 is **https://sskal.ac.in**
The School email is **contact@sskal.ac.in** and the contact telephone number is +91-877-2500270. The parents/cadets and aspirants are advised to obtain updates regarding Sainik School Kalikiri only from the official website.
Sd/
PRINCIPAL

సంపాదకీయం

వలస బాట!

దేశంలో బాలల దినోత్సవం నవంబర్ 14న వచ్చింది. ప్రశాంతంగా వెళ్ళిపోయింది. ప్రపంచ బాలల దినోత్సవం నవంబర్ 20న జరుగుతోంది. ఇదీ అలాగే వెళ్ళిపోతుంది. చిన్నారులు మాత్రం పుస్తకాల సంచి భుజానికి తగిలించుకోవాల్సిన వయసులో... అమ్మనాన్నల చెయ్యి పట్టుకొని...గుడ్డల మూట సంకకు తగిలించుకొని...బిక్క మొహంతో తడబడే అడుగులతో ఊరుకాని ఊరుకు... ఇల్లుకాని ఇంటికి వెళుతుంటారు. పుస్తకాలు, స్నేహితులు, పాఠశాల పరిసరాలు, ఆటపాటలను పక్కకు నెట్టి... కలం పట్టుకోవాల్సిన చేతులతో కలుపు మొక్కలు తీస్తుంటారు. లేదంటే...ఏ కాకా హోటల్లోనో టీ కప్పులు అందిస్తూ... కలలను కన్నీళ్లు చేసుకొని, మోయలేని ఆశల బరువులను లేత భుజాలపై మోస్తుంటారు. పాత రోజుల్లో బళ్లోకెళ్లే వయసొచ్చినా... బాల్యానికి చేటుండేది కాదు, ఆటపాటలకు లోటుండేది కాదు. 'కాలం నడుస్తున్నా పని చిక్కని చేతిలో/ పొట్ట కూడదీకుని/ ఆశల మూటల్ని బరువుగా మోస్తూ/ వలస బండి గడగడా కదిలిపోతుంది...' అంటాడో కవి. ఆ పిల్లాడికి తెలీదు...తాను వున్న ఊరిని, సొంత ఇంటిని వదిలేసి... వలసొచ్చానని. కాలం అంచుల మీద నిలబడి.. అలసిన వలస పక్షులు వీరు.

బాలకార్మిక చట్టం (1986) 14 ఏళ్ల లోపు బాలలతో పని చేయించరాదని నిర్దేశించింది. అయినా, దేశంలో ఎక్కడ చూసినా ముక్కుపచ్చలారకుండానే రెక్కలమ్ముకొనే అభాగ్యులు కోకొల్లలు. తాజాగా.. పనులు లేక, తినడానికి తిండి కరువై... కర్నూలు పశ్చిమ పల్లెలు వలస బాట పట్టాయి. పండుటాకులు, పసిపిల్లలను ఇంటి వద్ద వదిలి... కడుపు నింపుకొనే పనుల కోసం దారులు వెతుక్కుంటున్నారు. కూలి పనుల కోసం నగరాలకు, ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు వలస వెళ్తారు. వారితో పాటు పిల్లలు కూడా బడిమాని తల్లిదండ్రుల వెంట నడుస్తున్నారు. ఒక్క కర్నూలు జిల్లాలోనే నవంబర్‌లో 7,577 మంది విద్యార్థులు పాఠశాలలకు రావడం లేదని గుర్తించారు. ఇందులో ఆరు నుంచి 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలబాలికలు ఉన్నారు. తల్లిదండ్రులతోపాటే 4-10వ తరగతి వరకు చదివే విద్యార్థులు వలస బండెక్కుతున్నారు. 'గాల్లో వేలాడే బతుకు దీపాలు/ ఎప్పుడారిపోతాయో తెలువదు' అంటాడో కవి. ఒక దైన్యం నుంచి మరొక దైన్యానికి నిరంతర పయనం వారిది. మరోవైపు భారతదేశంలో పేదరిక నిర్మూలన కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక ఆయుధంగా వాడుతున్నామని ప్రధాని మోడీ 'టెక్ సమ్మిట్'లో తన సందేశాన్ని వినిపించారు. కానీ నేటికీ దేశంలోని సగానికిపైగా పల్లెలకు 2జీ సౌకర్యం కూడా లేదు. వాస్తవాలిలా వుంటే...2025 నాటికి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, ఆ దిశగా ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయని బాలల హక్కులను పర్యవేక్షిస్తున్న సంస్థలు చెబుతున్నాయి.

'బాలలు ఇంటికి ఆభరణాలు. భవిష్యత్ యుగానికి యజమానులు. గొప్ప తత్వవేత్తలు సహితం బాలల్లో బ్రహ్మాండం దర్శిస్తారు' అంటాడు బాలల తత్వవేత్త గిజూభాయి. అలాంటి బాలలు నేడు దైన్యంతో హైన్యంగా తమ అమూల్యమైన బాల్యాన్ని కోల్పోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలతో ఊదరకొడుతున్నా...అవి అక్కరకు రావడంలేదు. ఉచితంగా లభ్యమయ్యే విద్యను, వ్యవసాయ భూములను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. పేదలంతా ఎట్లా బతుకుతారో మాకవసరం లేదు. వాళ్లని పోషించాల్సిన బాధ్యతా మాకు లేదు... అని దబాయించే సంస్కృతీపరుల పక్షాన ప్రభుత్వాలు నిలుస్తున్నాయి. దీంతో... బతుకుదెరువు కోసం కుటుంబాలకు కుటుంబాలే వలస బాట పడుతున్నాయి. కళ్ళల్లో ఆశల్ని మొలిపించుకొని, గుండెలపై వలస ముద్రల్ని పొడిపించుకొని... ముళ్ళ దారుల్ని, మైలురాళ్ళను, మానవ నైజాలను వెక్కిరిస్తూ, ధిక్కరిస్తూ, దిగులు గుట్టల్ని మోసుకెళ్తున్న ఆ వలస పక్షులు తిరిగి సొంత గూటికి చేరాలి. మళ్లీ మళ్లీ ఇల్లు కదిలే పరిస్థితి రాకుండా వుండాలి. 'చదువు మనిషిని పూర్తి మానవుడిగా తీర్చిదిద్దుతుంది. చర్చ సంసిద్ధ మానవుడిగా తీర్చిదిద్దుతుంది. రాత కచ్చితమైన మానవునిగా తీర్చిదిద్దుతుంది' అని 16వ శతాబ్దినాటి బ్రిటిష్ రాజనీతిజ్ఞుడు ఫ్రాన్సిస్ బేకన్ అన్నాడు. సమాజంలో మనిషి తలరాతను మార్చేది చదువు మాత్రమే! ఆ చదువుకు బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. అప్పుడే చిన్నారులు దేశానికి భాగ్యవిధాతలు కాగలుగుతారు.

మహనీయుల మాట

పోటీలో ఒకళ్లే గెలుస్తారు. గెలవలేని మిగతా పిల్లలు నిరాశానిస్పృహలకు బలైపోతారు. జీవచ్ఛవాలుగా మిగిలిపోతారు. నిజానికి పోటీ అనేది విద్యార్థులలోని ప్రాణ శక్తిని హరించివేస్తుంది. వారిని వికృత రూపులుగా చేసివేస్తుంది.

- గిజుభాయి

రాజ్‌భవన్‌లతో రాజ్యాంగ కుట్ర!

ప్రస్తుతం

తమిళిసై

ఆరిఫ్ మహ్మద్ ఖాన్

ఆర్.ఎన్.రవి

> ఏది ఏమైనా రాష్ట్రాలు రాజ్‌భవన్‌ల నిరంకుశత్వాన్ని ఆమోదించే ప్రసక్తి వుండదు. వుండకూడదు. రాష్ట్రపతి హర్షామోదం (ప్లెజర్) వున్నంత వరకూ గవర్నర్లు పదవిలో వుంటారని మాత్రమే రాజ్యాంగం చెబుతుంది. అంటే ఎప్పుడైనా తొలగించవచ్చు, ఎంతకాలమైనా కొనసాగించవచ్చు. ఇలాంటి అవకాశం వున్న పదవి ఇదొక్కటే. అసలు రాష్ట్రపతి గారే నామకార్థపు దేశాధినేత కాగా ఆయన నియమించే గవర్నర్ రాష్ట్రాధినేతనంటే ఎలా కుదురుతుంది? రాజ్యాంగ పరంగా మర్యాద పూర్వకంగా విధులు నిర్వహించే బదులు సైంధవ పాత్రధారులుగా మారిన ప్రస్తుత పరిస్థితి ప్రజాస్వామ్యానికి...ప్రత్యేకించి రాష్ట్రాల హక్కులకు గొడ్డలి పెట్టు. ప్రజలు ఎన్నుకున్న సర్కార్లపై కేంద్రం నియమించిన ఏజంట్ల వంటి గవర్నర్లను అడ్డుపెట్టుకునే కేంద్ర కుటిలత్వం సహించరానిది.

తెలకపల్లి రవి

ఇటీవలి కాలంలో రాజకీయ నేతలకన్నా రాష్ట్రాల గవర్నర్లే ఎక్కువగా పతాక శీర్షికలు ఆక్రమిస్తున్నారని విమర్శకులు అనడంలో ఆశ్చర్యం లేదు. ఏకకాలంలో వివిధ రాష్ట్రాల గవర్నర్లు సంబంధిత ముఖ్యమంత్రులతో ప్రభుత్వాలతో నేరుగా తగాదా పడుతున్నారు. మీడియా ద్వారా బెదిరిస్తున్నారు. ఘర్షణ పడుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచీ గవర్నర్ల వ్యవస్థ వివాదాస్పదమే. అయినా 1950ల తర్వాత ఇంత తీవ్ర రాజ్యాంగ ఘర్షణ చూసింది లేదు. ఇలా రాజ్‌భవన్‌లను వివాదాలయాలుగా మార్చిన గవర్నర్లందరూ పూర్వాశ్రమంలో బిజెపి కీలక నేతలు. వీరి వల్ల అనిశ్చిత పరిస్థితికి గురవుతున్న వాటిలో అత్యధికం బిజెపి యేతర పార్టీల పాలన లోని రాష్ట్రాలు. తమిళనాడు బిజెపి అధ్యక్షురాలు తమిళిసై కి తెలంగాణ గవర్నర్ గిరీ అప్పగించింది. పశ్చిమ బెంగాల్ బిజెపి అధ్యక్షుడు తథాగత రాయ్‌ని త్రిపుర గవర్నర్‌గా నియమించి తర్వాత మేఘాలయకు పంపించింది. జగదీప్ ధన్కర్ బెంగాల్ గవర్నర్‌గా అక్కడి మమతా బెనర్జీ ప్రభుత్వంతో చెలగాటమాడగా ఆయనను ఏకంగా ఉప రాష్ట్రపతిని చేసింది. లౌకిక ముసుగుతో కాంగ్రెస్‌పై తిరుగుబాటు చేసి తర్వాత బిజెపిలో చేరిన ఆరిఫ్ మహ్మద్‌ఖాన్‌ను కేరళకు తరలించింది. తమకెంతో నమ్మకస్తుడైన మాజీ ఉన్నతాధికారి ఆర్.ఎన్.రవి ని తమిళనాడుకు పంపించింది. ఇవన్నీ బిజెపి హానికర విధానాలను వ్యతిరేకించే పార్టీల పాలన లోని రాష్ట్రాలు. కనుక ఇది ఉద్దేశ పూర్వకంగా సాగుతున్న రాజకీయ తతంగమే. కేంద్రంలోని బిజెపి రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చడం కోసం రాజ్‌భవన్‌లను వేదికలుగా చేసుకోవడం వల్ల కలిగిన అనర్థం.

సిబిఐ, ఇ.డి, ఎన్ఐఎ వంటి దర్యాప్తు సంస్థలనే గాక ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టును కూడా ఒత్తిడికి గురిచేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ రాజ్యాంగ కుట్రగా ఇది గోచరిస్తుంది. గవర్నర్ల వివాదాలలో అత్యధిక భాగం విశ్వవిద్యాలయాలతో ముడిపడి వుండటం కూడా బిజెపి రాజకీయ ఎత్తుగడలలో భాగమే, వారు ప్రభుత్వంలో ఎప్పుడూ విద్యాశాఖ తమ చేతిలోనే పెట్టుకుంటారు. విద్యారంగంలో తలదూర్చి పాఠ్యాంశాలను అంతర్గత వాతావరణాన్ని కలుషితం చేయడం, విద్యార్థి దశలోనే యువతను ప్రభావితం చేయడం బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కీలక వ్యూహాలు. ఇప్పుడు ఈ పని తమ గవర్నర్లకు బదలాయించబడింది. అదే సమయంలో రాష్ట్రాల హక్కులను పూర్తిగా హరించి కేంద్రీకృత పెత్తనానికి ప్రాతిపదిక వేసుకోవాలనే ఆ పార్టీ మౌలిక విధానం.

గవర్నర్ల పరిధి, పరిమితి

రాజ్యాంగం 153వ అధికరణం గవర్నర్ వుండాలని నిర్దేశిస్తూనే 13వ అధికరణం ద్వారా ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రివర్గం తనకు సలహాలిస్తూ సహాయపడాలని చెబుతున్నది. రాష్ట్ర పాలన గవర్నర్ పేరు మీద సాగుతుందని చెబుతూనే చట్టబద్ధంగా సంక్రమించే అధికారాలు మాత్రమే నెరవేర్చాలని 154 (2) (ఎ) ద్వారా స్పష్టం చేస్తున్నది. 123, 213, 311 (2), 317, 352 (1), 356, 360 వంటి వాటి కింద రాష్ట్రపతి, గవర్నర్ సంతృప్తి చెందడం అన్నదే విచక్షణాధికారాల కిందకు వస్తుంది. ఇందులో కూడా ప్రభుత్వాలను బర్తరఫ్ చేసే 356వ అధికరణం మాత్రమే గవర్నర్ స్వంతంగా చేయగలిగింది. ఈ ఒక్కటి తప్ప మరే ఇతర అంశమైనా ప్రభుత్వంతో సంప్రదించి మాత్రమే చేయవలసి వుంటుందని సుప్రీంకోర్టు 1974లో ఇచ్చిన ఒక తీర్పులో స్పష్టం చేసింది. 1967-90 మధ్య కేంద్రం 356 అధికరణాన్ని 90సార్లు దుర్వినియోగం చేసింది. అయితే ప్రతిపక్షాల ఆందోళన, బొమ్మై కేసులో సుప్రీంతీర్పు తర్వాత ఇది 17 సార్లకు తగ్గిపోయింది. 2011- 16 మధ్య అయిదు సార్లు మాత్రమే వినియోగించగలిగారు. గవర్నర్ల ద్వారా 356తో కేంద్రం ప్రభుత్వాలను కూల్చివేసే పద్ధతికి బ్రేకులు పడ్డాయి. ఈ నేపథ్యంలో ఒకే దేశం ఒకే పార్టీ ఒకే మోడీ అన్న చందంగా మరోసారి గవర్నర్ల ద్వారా ఇష్టారాజ్యం తీసుకురావడం సాధ్యమయ్యేది కాదు. కానీ బిజెపి నియమిత గవర్నర్లు అక్షరాలా అలాటి దుస్సాహస ప్రయత్నాలే చేస్తూ భంగపాటుకు గురవుతున్నారు.

ముగ్గురు గవర్నర్ల చిందులు

కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదేపదే పినరయి విజయన్ ప్రభుత్వంతో అడుగడుగునా ఘర్షణకు దిగుతున్నారు. శాసనసభలో ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ పాఠం సరిగా చదవలేదు. విశ్వవిద్యాలయ ప్రసంగాలలో ప్రగతిశీల మేధావుల ప్రసంగాలపై పేచీ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ వారినే సహాయకులుగా నియమించాలని పట్టుపట్టారు. ప్రభుత్వ విధానం తనకు ఆమోదం కాదని. అనేకసార్లు బహిరంగ వివాదం ప్రకటించారు. మంత్రులతో గిల్లికజ్జాలు పెట్టుకున్నా మొదట ముఖ్యమంత్రి సర్దుబాటు ధోరణి కనపర్చడంతో తర్వాత మరింత రెచ్చిపోయారు. పరిశ్రమల మంత్రి రాజీవ్ తనపై వ్యాఖ్యలు చేశారు గనక ఆయన నియామకానికి తన ఆమోదం ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించి నవ్వుల పాలైనారు. ఎందుకంటే రాజ్యాంగం ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమించాలని చెబుతున్నదే గాని ఏకపక్షంగా తొలగించే అధికారం గవర్నర్లకు ఇవ్వడంలేదు. విశ్వవిద్యాలయాలలో నియామకాలను శాసించేందుకు సిద్ధపడ్డారు. ఒక లెక్చరర్ నియామకం పక్షపాతంతో చేశారంటూ తగాదా పెట్టుకున్నారు. ఒక వైస్‌ఛాన్సలర్ విషయంలోనూ పేచీకి దిగి అందరు వి.సి లను రాజీనామా చేయాలని ఆదేశించారు. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టులలో కేసు వేయగా ఆయన ఉత్తర్వులను నిలిపేశారు. తెలంగాణ గవర్నర్ తీరు ఇంచుమించు డిట్టోగా వుంది. తమిళనాడు, తెలంగాణ గవర్నర్లు ఒకే అంశంపై వివాదం పెట్టుకోవడం బట్టి చూస్తే ఇది దేశమంతటా బిజెపి పెట్టుకున్న విధానమని అర్థమవుతుంది. వీరందరూ పప్పులో కాలేసిన అంశం ఒకటే. విశ్వవిద్యాలయ చాన్సలర్లుగా గవర్నర్ల అధికారం రాష్ట్రాల శాసనసభలు ఇచ్చిందే గాని రాజ్యాంగం ఇచ్చింది కాదు.

ఎందుకంటే విద్య ఉమ్మడి జాబితాలోది. వాటిపై కేంద్రం ముందు శాసనం చేస్తే అదే చెల్లుతుంది. ఈ లొసుగును ఆధారం చేసుకునే కేంద్రం విద్యారంగంపై రాష్ట్రాలను సంప్రదించకుండా అనేక ఏకపక్ష విధానాలను రుద్దుతున్నది. ఛాన్సలర్ హోదా విషయంలో అదే విధమైన అధికారం రాష్ట్రాలు ఉపయోగిస్తే రాజ్యాంగ విరుద్ధమైనట్టు గవర్నర్లు గాని కేంద్రం గాని గగ్గోలు పెట్టడం చట్టం ముందు నిలిచేదికాదు. ఎప్పుడో ఎన్టీఆర్ హయాంలోనే ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వుంటారని ఉమ్మడి రాష్ట్ర శాసనసభ చట్టం చేసింది. గవర్నర్ల రాజకీయ కుట్రల కారణంగా ఇప్పుడు తమిళనాడు, తెలంగాణ కూడా అలాటి శాసనాలు లేదా ఆర్డినెన్సులు చేయవలసి వచ్చింది. ముఖ్యమంత్రి సలహా మేరకు వాటిని ఆమోదించే బదులు ఈ ముగ్గురు గవర్నర్లు మా అధికారాలను మేమే ఎందుకు తగ్గించుకుంటామని అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై దాదాపు ఇరవై బిల్లులకు ఆమోదం తెలపకుండా తొక్కిపట్టడమే గాక విద్యామంత్రి వచ్చి వివరించాలని షరతు పెట్టారు. బిల్లులపై సంతకానికి కాలవ్యవధి ఏదీ రాజ్యాంగంలో లేదని వితండవాదన చేస్తున్నారు. వ్యవధి చెప్పకపోవడమంటే వెంటనే చేసేయాలని అర్థం తప్ప ఎడతెగని జాప్యం చేయొచ్చని కాదు. ఈ సందర్భంగా తమిళిసై రాజ్‌భవన్‌కూ ప్రగతి భవన్‌కూ పోటీ పెట్టి మాట్లాడారు. ముఖ్యమంత్రి పట్టించుకోని విషయాలు తన దర్బారులో తీరుస్తానన్నట్టు చెప్పారు. ఆఖరుకు ఎంఎల్ఎల కొనుగోలు కోసం బిజెపి సాగించిన ఆపరేషన్ ఫాంహౌస్‌ను కూడా అధికారికంగా ప్రస్తావించడం ఆమె రాజకీయ పక్షపాతానికి పరాకాష్ట. ఈ ఆపరేషన్‌లో తన సహాయకుడైన తుషార్ పేరు వచ్చిందని భుజాలు తడుముకున్నారు (వాస్తవానికి అది కేరళలో బిజెపి మిత్రపక్షం నాయకుడి పేరు). ఇవన్నీ నిలవకపోవచ్చునే సందేహంతో ఆమె తన ఫోన్‌నే ట్యాప్ చేసినట్టు ఆరోపణలు చేశారు. ఈ ఘర్షణ తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ తనకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదని తమిళిసై చేసిన ఆరోపణలను సాక్షాత్తూ ప్రధాని మోడీ కూడా బలపర్చడం ఇక్కడ గమనించదగింది. మర్యాదలు ఇవ్వకపోయినా ఈ సర్కారును రద్దు చేసే అధికారం తను ఉపయోగించకుండా ఉదారంగా వ్యవహరిస్తున్నట్టు చెప్పుకున్నారు.

కేరళ గవర్నర్ ఆరిఫ్ ఖాన్ అయితే రాజ్‌భవన్‌కు వచ్చి తేల్చుకోండని బహిరంగ సవాళ్లతో కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపుతామని బెదిరిస్తున్నారు. అత్యంత అరుదైన సందర్భాలలో తప్ప ఈ అవకాశం ఆయనకు వుండదని రాజ్యాంగ నిపుణులు స్పష్టంగా చెబుతున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి కూడా నీట్ ఆర్డినెన్సు తిరస్కారం, ఇ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్లు, మతతత్వ రాజకీయాలు ఇలా చాలా విషయాల్లో అవరోధాలు సృష్టిస్తూ తగాదా పడుతూనే వున్నారు. ఆయనను వెనక్కు పిలిపించాలని డిఎంకె, వామపక్షాలు, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్రపతికి లేఖ రాయాల్సి వచ్చింది. గతంలో మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోషియారి ఆదరాబాదరగా తొలుత దేవేంద్ర ఫడ్నవిస్‌ను ప్రమాణ స్వీకారం చేయించి అభాసుపాలైనారు. తర్వాత వచ్చిన ఉద్ధవ్ ఠాకరే ప్రభుత్వం పట్ల శత్రుపూరితంగా వుంటూ ప్రతిపాదనలన్నీ తిరగ్గొట్టారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లుగా వచ్చిన వారందరూ ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించడం నిత్యకృత్యం. ప్రస్తుతం ఆ పదవిలో వున్న విజయకుమార్ సక్సేనా తనే ప్రభుత్వమన్నట్టు వ్యవహరించడంపై సర్కారు న్యాయపోరాటం చేస్తున్నది. ఇలాంటి వివాదాలపై వివిధ రాష్ట్రాల నుంచి ఇంకా అనేక కేసులు పై న్యాయస్థానాల విచారణలో వున్నాయి. సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు, వ్యాఖ్యలు అనేకం గవర్నర్ల ఏకపక్ష పోకడలను తోసిపుచ్చేవిగా వుండటం స్వాగతించదగింది. ఏమైనా ఈ కేసులలో స్పష్టమైన ఉత్తర్వులతో రాజ్యాంగ స్పష్టత వస్తేనే గవర్నర్లకు కళ్లెం పడుతుంది.

ఏది ఏమైనా రాష్ట్రాలు రాజ్‌భవన్‌ల నిరంకుశత్వాన్ని ఆమోదించే ప్రసక్తి వుండదు. వుండకూడదు. రాష్ట్రపతి హర్షామోదం (ప్లెజర్) వున్నంత వరకూ గవర్నర్లు పదవిలో వుంటారని మాత్రమే రాజ్యాంగం చెబుతుంది. అంటే ఎప్పుడైనా తొలగించవచ్చు, ఎంతకాలమైనా కొనసాగించవచ్చు. ఇలాంటి అవకాశం వున్న పదవి ఇదొక్కటే. అసలు రాష్ట్రపతి గారే నామకార్థపు దేశాధినేత కాగా ఆయన నియమించే గవర్నర్ రాష్ట్రాధినేతనంటే ఎలా కుదురుతుంది? రాజ్యాంగ పరంగా మర్యాద పూర్వకంగా విధులు నిర్వహించే బదులు సైంధవ పాత్రధారులుగా మారిన ప్రస్తుత పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రత్యేకించి రాష్ట్రాల హక్కులకు గొడ్డలి పెట్టు. ప్రజలు ఎన్నుకున్న సర్కార్లపై కేంద్రం నియమించిన ఏజంట్ల వంటి గవర్నర్లను అడ్డుపెట్టుకునే కేంద్ర కుటిలత్వం సహించరానిది. ★

చట్టబద్ధమైన పని పద్ధతులు కోరుతున్నాం....

సందర్భం

సిహెచ్. కుమార్

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రస్తుతమున్న కార్మిక చట్టాలన్నిటినీ కలిపి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చివేసింది. గత పార్లమెంట్ సమావేశాలలో వేతన నిబంధనల చట్టం ఆమోదం పొందింది. వీటి ప్రభావం అన్ని రంగాలతో పాటు సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్.పి.ఇ-మెడికల్ రిప్స్) రంగం మీద కూడా పెద్ద ఎత్తున పడుతుంది. ఎన్నో సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్టం-1976ని నిర్వీర్యం చేస్తూ త్వరలో "వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రత మరియు పని పద్ధతులు" పేరుతో కొత్త నిబంధనను ప్రవేశబెట్టబోతున్నది. అలాగే మరో రెండు నిబంధనలను త్వరలో ఆమోదానికి ప్రవేశబెట్టబోతున్నట్టు తెలిపింది. సామజిక భద్రత మరియు పారిశ్రామిక సంబంధాలకు సంబంధించి రెండు కొత్త నిబంధనల ద్వారా కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసి, బేరసార హక్కులను తొలగించి, దోపిడీని మరింత తీవ్రతరం చేసేందుకు అనుకూ లంగా ప్రభుత్వం వీటిని రూపొందిం చింది. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్ట సవరణ వల్ల ఇప్పటికే సాధించుకున్న హక్కులను కోల్పోవడమే కాకుండా, మరింత దుర్భర పని పద్ధతుల లోకి నెట్టివేయబడతారు. అసలుకే పని పద్ధతులు నిర్ణయించబడని పరిస్థితుల్లో యాజమాన్యాల ఒత్తిడికి...సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ తీవ్ర మానసిక, శారీరక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కొత్త లేబర్ కోడ్లతో వారి జీవన ప్రమాణాలు మరింత దిగజారనున్నాయి. పని పద్ధతుల కొలమానం లేని కారణంగా ఇప్పటికే యాజమాన్యాలు సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తూ కక్ష సాధింపు చర్యలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

కార్మికులు సాధించిన హక్కులను కోవిడ్ గడ్డుకాలంలో వివిధ మార్గాల్లో లాక్కోవడానికి యాజమాన్యాలు ప్రయత్నించాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు మరియు కోర్టులు పని చేయకపోవడం వంటి కారణాలు యాజమాన్యాలు మరింత దూకుడుగా వ్యవహరించేందుకు కారణమయ్యాయి. కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమవడమే కాకుండా, కార్మిక వ్యతిరేక విధానాలతో ముందుకు సాగడానికి యజమానులను ప్రోత్సహించింది. వేతనాలు చెల్లించకపోవడం, వేతనాల అక్రమ కోత, బదిలీలు, మూసివేతలు, ఉద్యోగ నష్టం మరియు సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులను

వేధించడానికి వివిధ ఆన్‌లైన్ వర్కింగ్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టడం ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. డిజిటలైజేషన్ పేరుతో సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులపై అన్ని రకాల దాడులను యాజమాన్యాలు ప్రోత్సహించాయి. ఈ దాడులు ఫీల్డ్‌వర్కర్ల హక్కులపై మొదలైనప్పటికీ... తర్వాత బేరసార హక్కులతో సాధించుకున్న ఒప్పందాలు, కంపెనీ యూనియన్ మధ్య కుదిరిన అవగాహనలు రద్దయ్యే దిశగా కొనసాగుతున్నాయి. సమావేశాలు మరియు ఇతర రకాల నిరసనలపై ప్రభుత్వం ఆంక్షలు విధించినప్పుడు యాజమాన్యాల దాడులు విపరీతంగా పెరిగాయి. ద్వైపాక్షిక ఒప్పందాలను, ఉన్న చట్టాలను పక్కన పెట్టి ఏకపక్షంగా కొత్త పని విధానాలను ప్రవేశపెడుతున్నారు. దాదాపు ప్రతి కంపెనీలోనూ సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులపై కొత్త పని పద్ధతుల ద్వారా డిజిటల్ దాడులు జరిగాయి.

లాక్‌డౌన్‌లో యాజమాన్యాలు చాలావరకు తమ ఉద్యోగులను ఇంట్లోనే ఉండాలని, భద్రతను కొనసాగించాలని సూచించాయి. కానీ, వేతనాలు చెల్లించడం మటుకు ఆపేశాయి. ఉద్యోగులు వారి కుటుంబాల ఆరోగ్యం పట్ల బాధ్యత తీసుకోవాల్సిన యాజమాన్యాలు ఆ పని చేయకుండా, ఉద్యోగుల సంఖ్య తగ్గించడం, హెడ్‌క్వార్టర్స్ మూసివేయడం వంటి అనైతిక చర్యలకు పాల్పడ్డాయి. బదిలీలు, టెర్మినేషన్లు ఈ కాలంలో బాగా పెరిగాయి. ఈ విషయాలను కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ వీటిని నివారించడానికి ప్రభుత్వపరంగా చెప్పుకోదగ్గ ప్రయత్నాలేవీ జరగలేదు. రాష్ట్ర స్థాయి లేబర్ అధికారులు కొందరు చర్యలు తీసుకున్నప్పటికీ సంక్షోభ సమయంలో మెజారిటీ ఉద్యోగులకు న్యాయం జరగలేదు. కోవిడ్ ఉధృతంగా వున్నప్పుడు, లాక్‌డౌన్ సమయంలో కూడా యాజమాన్యాలు చాలా వరకు తమ ఉద్యోగులను పట్టించుకోలేదు.

డిజిటల్ మోడ్ శాస్త్రీయమైనది కాదని, సేల్స్ ప్రమోషన్ జాబ్‌లో ఎంప్లాయ్, డాక్టర్ ముఖాముఖి పరస్పర చర్యను భర్తీ చేయడం సాధ్యం కాదని కోవిడ్ అనుభవం స్పష్టంగా తెలియచేసింది. కానీ, యాజమాన్యాలు ఇప్పటికీ ప్రతి విషయానికి ఎస్‌పిఇ లను బాధ్యులను చేస్తూ బెదిరించడమే కాకుండా వేతన తగ్గింపు, శిక్షాత్మక చర్యలకు పూనుకుంటున్నాయి. యాజమాన్యాలు ఉద్యోగుల అభిప్రాయాలను తీసుకోవడం, గుర్తింపు పొందిన యూనియన్లతో చర్చించడం లాంటివి చేయకుండా నిరంకుశంగా ముందుకు వెళ్తున్నాయి. టార్గెట్ అందుకోవడంలో విఫలమైన సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులను ఇదే టెక్నాలజీతో వేధింపులకు గురిచేస్తున్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సంభాషణలను అనైతికంగా రికార్డ్ చేసి, వాటి గురించి విశ్లేషణ పేరుతో లోపాలను ఎత్తి చూపుతూ మరింత వేధింపులకు పాల్పడుతున్నాయి. సేల్స్ ప్లానింగ్, మార్కెట్ ఫీడ్‌బ్యాక్ డేటా సేకరణ, సేల్స్ సమీక్ష పేర్లతో సాధ్యపడని వివిధ అవాస్తవిక వివరాలను అందించమంటూ యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నాయి.

ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లతో పాటు, అది అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, యాజమాన్య అనుకూల విధానాలతో సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులపై దాడులు మరింత పెరుగుతాయని అంచనా. ఈ దాడులను ఎదుర్కోగలగాలంటే మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని పద్ధతులు ఏర్పాటు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. వీటితో పాటు జిడిపి లో ఆరోగ్యానికి నిధుల కేటాయింపు పెంచాలి. మందులపై, మందుల పరికరాలపై జిఎస్‌టి పూర్తిగా తొలగించాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఇటువంటి ప్రధానమైన డిమాండ్లతో "ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా" ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాలను భాగస్వాములను చేసుకుని ఈ నెల 21న ఢిల్లీలో ర్యాలీ నిర్వహిస్తున్నాం. ఈ ర్యాలీకి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఫెడరేషన్ కోరుతున్నది.

/ వ్యాసకర్త : ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి /

ఎన్నికల ఎజెండాగా సిపిఎస్ రద్దు

సిపిఎస్ రద్దు నేడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ముగించుకున్న హిమాచల్ ప్రదేశ్, తాజాగా ఎన్నికల నగారా మోగిన గుజరాత్ రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు ఉద్యోగులు. ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. ఏడుకు చేరే దారి వెదకాలి. అలాగే 2023 మే, డిసెంబర్ నెలల మధ్య కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు ముందుకొస్తున్నాయి. అక్కడ కూడా సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది. ఇక్కడ కూడా ప్రధానంగా ఓపిఎస్ అమలుకు మోకాలు అడ్డం పెడుతున్న పార్టీ బిజెపి. మిగతా పార్టీలపై ఒత్తిడి పెంచగలిగితే సిపిఎస్ రద్దుకు గట్టి హామీ పొందగల అవకాశం వుంది. ఇక 2024లో జాతీయ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. జాతీయ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిషా రాష్ట్రాల శాసనసభలకు కూడా ఎన్నికల వేడి తగలక మానదు. 2022, 2023 ఎన్నికల్లో ఆశించిన విధంగా సిపిఎస్ రద్దుకు కట్టుబడిన ప్రభుత్వాలు వచ్చినట్లైతే, 2024 జాతీయ ఎన్నికల నాటికి సిపిఎస్ రద్దు విషయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు విస్మరించలేని ఒక అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. సిపిఎస్ రద్దు కావాలంటే దేశంలో ఈ సానుకూల పరిస్థితులే సమకూరాలి. అప్పుడిక 2024లో మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నాటికి సీన్ రివర్స్ కాక తప్పదు. అయితే ఈ అంచనాలు వాస్తవ రూపం దాల్చాలంటే, ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సిపిఎస్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకోవాలి. అందుకోసం సదస్సులు, సెమినార్లు, ధర్నాలు, ఆందోళనలు అవిశ్రాంతంగా జరుగుతూనే వుండాలి. చిన్న చిన్న అవరోధాలకే ఆగిపోకూడదు. పాలక వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తాయి. మొన్న సెప్టెంబర్‌లో జరిగిన సిపిఎస్ వ్యతిరేక ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అణచివేసిన తీరు దీనికి ఉదాహరణ. కాబట్టి జావగారిపోవడం కాదు. తట్టుకొని నిలబడాలి. అందుకు ఐక్య కార్యాచరణ అత్యవసరం. ఉద్యోగులు వారి సంఘాల మధ్య గరిష్ట స్థాయి ఐక్యత సాధించడంతో పాటు కార్మిక సంఘాల సహకారాన్ని కూడా తీసుకోవాలి. వాస్తవానికి సిపిఎస్ చట్టం కాకుండా 2004 నుండి దాదాపు దశాబ్ద కాలం పాటు పార్లమెంట్‌లో పోరాడింది వామపక్షం. కాబట్టి సిపిఎస్ వ్యతిరేక ఉద్యమానికి వామపక్ష పార్టీలు, వాటి ఆధ్వర్యంలోని ప్రజాసంఘాలు నిజమైన మిత్రులు. ఈ విధమైన విశాల మద్దతు కూడగట్టగలిగితేనే ఉద్యోగుల సిపిఎస్ రద్దు కల నెరవేరుతుంది. కాబట్టి ఉద్యోగులు, వారి సంఘాలు ఈ దిశగా ఆలోచించి ఆచరణకు పూనుకోవడం నేటి కర్తవ్యం.

- వి.రాజగోపాల్,
సెల్ : 9133084262

సిపిఎం చొరవతో కూలిన 'వివక్ష' గోడ

పెరంబలూరు : సిపిఎం చొరవతో తమిళనాడులో మరో 'వివక్ష, కులదురహంకార' గోడ కూలిపోయింది. మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తూ, కులం పేరుతో దళితులను అగచాట్లకు గురిచేస్తున్న గోడను ఎట్టకేలకు అధికారులు కూల్చివేశారు. పెరంబలూరు జిల్లా ఆలతూరు తాలూకా పడలూరులో ఉమ్మడి బావిని ఆనుకుని ఉన్న మార్గంలో వంద అడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తుతో ఓ గోడను అగ్రవర్ణాలు నిర్మించాయి. ఆ గోడను అధికారులు శనివారం కూల్చివేశారు. సిపిఎం, టిఎన్‌యుఇఎఫ్ నేతృత్వంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేసిన నేపథ్యంలో అధికారులు ఈ చర్య తీసుకున్నారు. పడలూరు గ్రామంలో 900 హిందూ మతాన్ని అనుసరిస్తున్న కుటుంబాలు, 450 ఇతర మతాలను అనుసరిస్తున్న కుటుంబాలు నివాసముంటున్నాయి. వారికి ఉమ్మడి బావి, మహిళా ఆరోగ్య కేంద్రం ఉన్నాయి. పెత్తందారులు ఈ గోడ కట్టడం వల్ల బావి వద్దకు, ఆరోగ్య కేంద్రం వద్దకు దళితులు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. ఆ మార్గంలో రావద్దని దళిత మహిళలను పెత్తందారులు బెదిరించారు. దీంతో, సిపిఎం, టిఎన్‌యుఇఎఫ్ ఆధ్వర్యాన ఈ నెల 7న జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం అందజేశారు. దీంతో, కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ నెల 17న ఎస్‌పిని నేతలు కలిసి, చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో, శనివారం జిల్లా అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని గోడను కూల్చివేశారు. సిపిఎం పోరాటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 'అంటరాని' గోడలను ఇప్పటికే కూల్చివేశారు. 2008లో మధురైలో గోడను కూల్చివేసిన దగ్గర నుంచి, రాష్ట్రవ్యాప్తంగా ఈ పోరాటం కొనసాగుతోంది. కుల దురహంకారంతో సాగుతున్న దాడులను నివారించేందుకు సిపిఎం రాజీలేని పోరాటం కొనసాగిస్తోంది.

7 నుంచి 29 వరకూ
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- **బడ్జెట్ సమావేశాలకే కొత్త పార్లమెంట్ భవన్!**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 7 నుంచి 29 వరకు జరగనున్నాయి. ఈ మేరకు శనివారం లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటన విడుదల చేసింది. 23 రోజుల పాటు 17 సిట్టింగ్‌లు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు బిల్లులను ఆమోదించాలని ప్రభుత్వం యోచిస్తోంది. మరోవైపు ప్రజా సమస్యలపై చర్చకు ప్రతిపక్షాలు ఒత్తిడి చేయనున్నాయి. ఈ సమావేశాల్లో వివాదాస్పద దేశద్రోహ చట్టంలో సవరణ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దేశద్రోహ చట్టంలో మార్పులు తీసుకురావచ్చని మోడీ ప్రభుత్వం ఈ నెల 1న సుప్రీంకోర్టుకు తెలిపింది. తొలి రోజు లోక్‌సభ సిట్టింగ్ సభ్యుడు, సమాజ్‌వాదీ పార్టీ నేత ములాయం సింగ్ యాదవ్ మరణానికి ఉభయ సభలు సంతాపం తెలపనున్నాయి. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఉన్నందున పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరు కాకపోవచ్చునని జైరాం రమేష్ అన్నారు. పార్లమెంట్ సభా వ్యవహారాలు, ఇతర అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరగాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సాధారణంగా ప్రతి ఏడాది నవంబర్ మూడో వారంలో శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈసారి గుజరాత్ ఎన్నికలు ఉండటంతో డిసెంబర్‌లో సమావేశాలు ప్రారంభిస్తున్నారు.

బడ్జెట్ సమావేశాలకే కొత్త పార్లమెంట్ భవన్

బడ్జెట్ సమావేశాల నాటికి కొత్త పార్లమెంట్ భవనం పూర్తయ్యే అవకాశం ఉంది. రూ.1,200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కొత్త పార్లమెంట్ భవనం అక్టోబర్ నాటికి పూర్తి అవుతుందని తొలుత ప్రభుత్వం ప్రకటించింది. పూర్తికాకపోవడంతో, ఆ తరువాత నవంబర్‌కు, ఇప్పుడు డిసెంబర్‌కు పూర్తవుతుందంటూ ప్రభుత్వం తెలిపింది. 2023 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొత్త పార్లమెంట్ భవనంలోనే జరుగుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

శ్రద్ధావాకర్ కేసులో మారణాయుధాల గుర్తింపు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ అమీన్‌ను పోలీసులు విచారిస్తున్నారు. తాజాగా శ్రద్ధా మృతదేహాన్ని 35 భాగాలుగా కత్తిరించిన ఆయుధాల్ని అమీన్ ఫ్లాట్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి ఈ కేసు దర్యాప్తులో కీలకంగా మారనున్నాయని పోలీసులు వెల్లడించారు. శ్రద్ధా మృతదేహాన్ని 35 భాగాలుగా కత్తిరించిన తర్వాత ఆ ప్రదేశంలో పడిన రక్తపు మరకల వాసన లేకుండా ప్రత్యేక రకమైన యాసిడ్‌తో తుడిచానని అఫ్తాబ్ పోలీసులకు తెలిపాడు. ఇక శ్రద్ధా రక్తపు మరకలున్న దుస్తుల్ని చెత్త వ్యాన్‌లో పడేసినట్లు పోలీసులకు తెలిపాడు. అఫ్తాబ్ సమాచారం మేరకు శ్రద్ధా దుస్తుల్ని కనుగొనేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అఫ్తాబ్ నివాసానికి దగ్గరగా ఉండే రెండు డంపింగ్ స్పాట్‌లను పోలీసులు గుర్తించారు. మరిన్ని ఆధారాల కోసం వారు నివాసమున్న ఫ్లాట్‌లోని బట్టలన్నీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికీ శ్రద్ధా మొబైల్ ఫోన్ పోలీసులకు దొరకలేదు. అడవిలో దొరికిన శరీర భాగాలు శ్రద్ధావా, కావా అని నిర్ధారించేందుకు డిఎన్ఎ పరీక్షల నివేదిక రావడానికి మరో 15 రోజుల సమయం పడుతుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో పోలీసులు సిసి టీవీ ఫుటేజ్‌ల్ని సైతం పరిశీలిస్తున్నారు. నిందితుడు బ్యాగ్‌తో నడిచివెళ్లిన దృశ్యాలు పోలీసులకు లభించాయి. ఆఫ్తాబ్ - శ్రద్ధా కలిసిన డేటింగ్ యాప్ గురించిన వివరాల్ని కూడా పోలీసులు సేకరిస్తున్నారు.

యుద్ధాన్ని ముగించాలి

- **అపెక్ నేతల పిలుపు**

అపెక్ సమావేశం వద్ద చర్చించుకుంటున్న జిన్‌పింగ్, కమలా హారిస్

బ్యాంకాక్ : ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించాలని ఆసియా-పసిఫిక్ దేశాల నేతలు పిలుపునిచ్చారు. సుస్థిర అభివృద్ధి దిశగా ప్రాంతీయ దేశాల ఆర్థిక వ్యవస్థలను నడిపిస్తామని ప్రతిన చేశారు. శనివారంతో అపెక్ (ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వేదిక) సమావేశాలు ముగిశాయి. ఈ సమావేశాలకు థాయిలాండ్ ఆతిథ్యమిచ్చింది. కొన్ని సభ్య దేశాలు రష్యా యుద్ధాన్ని ఖండించగా, చైనాసహా కొన్ని దేశాలు భిన్నాభిప్రాయం వ్యక్తం చేశాయి. సమావేశాల ముగింపులో అపెక్ నేతలు జారీ చేసిన డిక్లరేషన్‌లో రష్యా యుద్ధంపై ఈ భిన్నమైన అభిప్రాయాలను పొందుపరిచారు. వాణిజ్యాన్ని, సన్నిహిత ఆర్థిక సంబంధాలను పెంపొందించడంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించే అపెక్ ఇటువంటి ఘర్షణలను పరిష్కరించే వేదిక కాదని డిక్లరేషన్ పేర్కొంది. యుద్ధం, భద్రత అనే అంశాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన పర్యవసానాలు కలగచేస్తాయని పేర్కొంది. యుద్ధం కారణంగా ప్రజలు అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ద్రవ్యోల్బణం దారుణంగా తయారైందని నేతలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సరఫరా వ్యవస్థ దెబ్బతిందని, ఆర్థిక అభద్రత పెరిగిపోయిందని అన్నారు. ఈ వారం ప్రారంభంలో బాలిలో జరిగిన జి-20 సదస్సు జారీ చేసిన డిక్లరేషన్ మాదిరిగానే అపెక్ కూడా డిక్లరేషన్ జారీ చేసింది. థాయి ప్రధాని ప్రయూత్ చాన్ ఓచా నుంచి అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అపెక్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. వచ్చే ఏడాది శాన్‌ఫ్రాన్సిస్కోలో తదుపరి అపెక్ సదస్సు జరగనుంది.

జిన్‌పింగ్‌తో కమలా హారిస్ భేటీ

శనివారం నాటి చివరి సమావేశం ప్రారంభం కావడానికి ముందు కమలా హారిస్ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరు పక్షాలు కమ్యూనికేషన్ సంబంధాలు కొనసాగించాలని నిర్ణయించాయి. ఈ వారం ప్రారంభంలో అధ్యక్షుడు జో బైడెన్‌తో జరిగిన సమావేశం, ఇరు దేశాల సంబంధాల్లో 'తదుపరి దశ' దిశగా ఒక అడుగు అని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన సంబంధాలు తిరిగి నెలకొనేలా చూడడంలో హారిస్ క్రియాశీల పాత్ర పోషించగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు. చైనాతో ఘర్షణలను అమెరికా కోరుకోదని హారిస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ అంశాలపై ఇరు పక్షాలు పరస్పరం సహకరించుకోవాలన్నారు.

ఖషోగ్గి హత్య కేసులో
సౌదీ యువరాజుకు రక్షణపై అమెరికా వివరణ

మోడీ ఘటనను ఉదహరించిన వైనం

న్యూఢిల్లీ : ఇటీవల సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌కు ప్రాసిక్యూషన్ నుంచి అమెరికా కల్పించిన రక్షణ 2014లో ప్రధాని నరేంద్ర మోడీకి కల్పించినటువంటిదేనని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి దారుణ హత్య కేసులో నిందితుడిగా వున్న సౌదీ యువరాజుకు ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించడంపై పదే పదే అడుగుతున్న ప్రశ్నలకు అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ ప్రతినిధి వేదాంత్ పటేల్ పై శుక్రవారం వివరణ ఇచ్చారు. ఆనాడు మోడీకి కూడా ఇదే రీతిలో రక్షణ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా ఈ విధానాన్ని అవలంబించడం ఇదే మొదటిసారి కాదని, గతంలో కూడా పలువురు దేశాధినేతలకు దీన్ని వర్తింపచేశామని పేర్కొన్నారు. 1993లో హైతీ అధ్యక్షుడికి, 2001లో జింబాబ్వే అధ్యక్షుడికి, 2014లో నరేంద్ర మోడీకి, 2018లో కాంగో అధ్యక్షుడికి ఈ రక్షణను కల్పించామన్నారు. ప్రభుత్వ, దేశాధినేతలకు, విదేశాంగ మంత్రులకు ఈ తరహాలో రక్షణ కల్పిస్తూనే వచ్చామన్నారు. భారత్ దీనిపై స్పందించాల్సి వుంది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో వాటిని నిలువరించడానికి అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న మోడీ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోలేదనే ఆరోపణలపై 2005లో మోడీపై అమెరికా వీసా నిషేధాన్ని విధించింది. 2014లో మోడీ తిరిగి ప్రధాని అయ్యేవరకు ఇదే విధానం కొనసాగింది.

రష్యాలో గ్యాస్ లీక్

- **నలుగురు చిన్నారులు సహా 9మంది మృతి**

మాస్కో : రష్యాలోని ఆగ్నేయ సఖాలిన్ దీవిలోని తైమోవ్‌స్కోయ్ గ్రామంలో ఐదంతస్తుల భవనంలో శనివారం తెల్లవారుజామున గ్యాస్ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు చిన్నారులతోసహా తొమ్మిది మంది మరణించారని స్థానిక గవర్నర్ తెలిపారు. 1980ల్లో ఇటుకలతో నిర్మించిన ఈ భవంతిలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది గ్యాస్ లీక్ అని భావిస్తున్నారు, పూర్తి వివరాలు తెలియాల్సి వుందని అత్యవసర సేవల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ పేలుడు ధాటికి పలు అంతస్తుల భవనాలు కుప్పకూలిన దృశ్యాలను రష్యా 24 టెలివిజన్ చానల్‌లో ప్రసారం చేశారు.

గుజరాత్‌లో తొమ్మిది స్థానాల్లో సిపిఎం పోటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తొమ్మిది నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు సిపిఎం ప్రకటించింది. సిపిఎంకి ఓటు వేయాలని, బిజెపిని ఓడించాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. వర్లీ హస్ముఖ్‌భాయి రమన్‌బాయి (ఉంబెరగానో), రమన్‌భాయి జాదవ్ (మోడస), కనుబాయి కుబేర్‌బాయి కటర (ఫతేపుర), నీలేష్‌బాయి నిస్రాట (లిఖ్మేడ), మేహతా అరుణ్‌బాయి (భవనగర్ ఈస్ట్), రాథోడ్ మహ్రబాయి (భవనగర్ వెస్ట్), రాథోడ్ దీపక్‌బాయి (ఓల్‌పాడ్), రోషనీబెన్ (ధనధుక), భారత్‌బాయి (లింబాయట్)లు పోటీ చేయనున్నారు.

హిందీ తప్పనిసరి పరీక్షను ఉపసంహరించుకోవాలి

- **కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిపిఎం ఎంపి ఎఎ రహీం లేఖ**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ యూనివర్శిటీలో చేరిన విద్యార్థులకు పెట్టే హిందీ తప్పనిసరి పరీక్ష (సిటిహెచ్)ను ఉపసహరించుకోవాలని సిపిఎం ఎంపి ఎఎ రహీం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు లేఖ రాశారు. ఎబిలిటీ ఎన్‌హెన్స్‌మెంట్ కంపల్సరీ కోర్స్ (ఎఇసిసి)లో ఇంగ్లీష్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018, 2019, 2020, 2021లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు కంపల్సరీ టెస్ట్ ఇన్ హిందీ (సిటిహెచ్) రిజిస్టర్ అయితే, వారికి డిగ్రీలు ఇస్తామని ఢిల్లీ యూనివర్శిటీ నవంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఇందులో ఇంగ్లీష్ ఉండేదని, ఇప్పుడు కేవలం హిందీ ఒక్కటే ఆప్షన్‌గా పెట్టారని పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని, హిందీని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.

అభిషేక్ బోయినపల్లికి మరో ఐదు రోజుల ఇడి కస్టడీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయిన అభిషేక్ బోయినపల్లికి మరో ఐదు రోజుల పాటు ఇడి కస్టడికి సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతించింది. శనివారం రౌస్ అవెన్యూ కోర్టులో అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌లను హాజరు పరిచారు. సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ విచారించారు. అభిషేక్ బోయినపల్లి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఇప్పటికే స్టేట్‌మెంట్ రికార్డు చేశారని, ఏమీ స్వాధీనం చేయలేదని తెలిపారు. కస్టడీ అవసరం లేదని అన్నారు. ఇడి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ అభిషేక్ రూ.వంద కోట్లు ముడుపులు ఇచ్చారని, అందులో రూ.30 కోట్లు హవాలా ద్వారా హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తెచ్చారని తెలిపారు. ఈ కేసులో చందన్ రెడ్డి, బుచ్చిబాబులను విచారిస్తున్నామని, తమకు మరో తొమ్మిది రోజుల పాటు కస్టడీ ఇవ్వాలని కోరారు. దీంతో ఐదు రోజుల కస్టడీకి ఇస్తూ న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఆదేశాలు ఇచ్చారు. ఇదే కేసులో అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి భార్య కనికా టేక్రివాల్‌ను ఇడి శనివారం విచారించినట్లు సమాచారం.

నేడు నేపాల్ ఎన్నికలు సర్వం సిద్ధం

ఖాట్మాండు : నేపాల్ సాధారణ ఎన్నికలు, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఇందుకోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో సుమారు కోటీ 80 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఫెడరల్ పార్లమెంట్‌కు ఎన్నిక కానున్న 275 మంది సభ్యుల్లో 165 మందిని ప్రత్యక్ష ఓటింగ్ ద్వారాను, మిగతా 110 మందిని దామాషా పద్ధతిలోనూ ఎన్నుకుంటారు. ప్రొవిన్షియల్ అసెంబ్లీలో 550 మందిలో 330 మందిని నేరుగా, 220 మందిని దామాషా పద్ధతిలో ఎన్నుకుంటారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఫలితాలు విడుదలకు కొన్ని రోజులు పట్టవచ్చు. పోటీ చేస్తున్న 2,412 మంది అభ్యర్థుల్లో 867 మంది స్వతంత్రులు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్, యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ (సిపిఎన్-యుఎంఎల్) 141 మందిని నిలపగా, నేపాలీ కాంగ్రెస్, సిపిఎన్ మావోయిస్ట్ సెంటర్ వరుసగా 91, 46 మంది అభ్యర్థులను నిలిపాయి. ఎన్నికల కోసం 2,67,000 మంది ఎన్నికల సిబ్బందిని, సుమారు మూడు లక్షల మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

శక్తిస్థల్ వద్ద ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

ఇందిరా గాంధీకి ఘన నివాళి

న్యూఢిల్లీ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పలువురు ఘననివాళులర్పించారు. ప్రధాని మోడీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గె, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళులర్పించారు. సోనియా తదితరులు శనివారం ఉదయం శక్తిస్థల్‌లోని ఇందిరాగాంధీ మెమోరియల్ వద్ద నివాళులర్పించారు. చెక్కు చెదరని స్ఫూర్తికి, ధైర్య సాహసాలకు మారు పేరైన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో ఎప్పటికి నిలిచి వుంటారని మల్లికార్జున ఖర్గె ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించేందుకు ఆమె తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. మహారాష్ట్రలో జోడో యాత్రలో వున్న రాహుల్ గాంధీ కూడా ఆమెకు ఘనంగా నివాళి అర్పించారు. ఆమె జీవిత విశేషాలపై ఒక వీడియోను ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ దేశ ప్రజలకు దుర్గాదేవి అని, శత్రువులకు కాళికా దేవి అని ఆయన ట్వీట్ చేశారు. తన నాయనమ్మతో కలిసి వున్న ఫోటోను బిజెపి ఎంపి వరుణ్ గాంధీ పంచుకున్నారు. 'నాయకత్వ లక్షణాలే కాదు, ఉదారత కూడా ఆమె సొంతం. శక్తి సామర్థ్యాలే కాదు, ఆమెలో మాతృత్వం కూడా వుంది. ఈ దేశానికి మాతృమూర్తి అయిన ఆమెకు ఘనంగా నివాళి' అంటూ ట్వీట్ చేశారు. సమైక్యతా స్ఫూర్తి పేరుతో కాంగ్రెస్ పార్టీ ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది.

అరుణాచల్‌ప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ని ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ శనివారం అరుణాచల్‌ప్రదేశ్‌లోని తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఇటానగర్‌లో ఉన్న ఈ విమానాశ్రయాన్ని... డోనీపోలో ఎయిర్‌పోర్ట్ అని కూడా పిలుస్తారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని పురాతన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించేలా సూర్యుడు (డోనీ) చంద్రుడు (పోలో) విమానాశ్రయం పేరు ప్రతిబింబిస్తుంది. డోనీ పోలో విమానాశ్రయం ఈశాన్యభారతంలో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కావడం విశేషం. ఈ విమానాశ్రయంతో కలిపి మొత్తం ఈశాన్య భారతంలో మొత్తం 16 విమానాశ్రయాలున్నాయి. ఈరోజు ప్రధాని 600 మెగావాట్ కమెంగ్ జలవిద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించి.. జాతికి అంకితం చేశారు. డోనీపోలో విమానాశ్రయం 2,300 మీటర్ల రన్‌వే, 747 విశాలమైన విమానాలను నడపడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ విమానాశ్రయం విస్తీర్ణం 690 ఎకరాల్లో.. 640 కోట్లతో దీన్ని అభివృద్ధి చేశారు. ఇది గంటకు 200 మంది ప్రయాణికుల నిర్వహణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. గతంలో ఇటానగర్ ప్రజలు విమాన ప్రయాణానికి అస్సాంలోని దిబ్రూఘర్ లేదా గౌహతి ఎయిర్‌పోర్ట్‌ల నుంచి వెళ్లేవారు. వారు అక్కడికి వెళ్లాలంటే సుమారు ఆరు నుంచి పది గంటల వరకు ప్రయాణించేవారు. డోనీపోలో ఎయిర్‌పోర్ట్‌కు ప్రధాని మోడీ ఫిబ్రవరి 2019లో శంకుస్థాపన చేశారు.

ఆటో రిక్షాలో పేలుడు : ఇద్దరికి తీవ్రగాయాలు

మంగళూరు : కర్ణాటకలోని మంగళూరులో శనివారం సాయంత్రం ఆటోలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్, ప్రయాణికుడు తీవ్ర గాయాల పాలయ్యారు. వారు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళూరు నగర పోలీసు కమిషనర్ ఎన్ శశికుమార్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఆటోలో పేలుడు పదార్థాలు తీసుకెళ్తుండగా, ఒక్కసారిగా పేలుడు సంభవించిందని తెలిపారు. కంకానది పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదానికి గల కారణాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ టీమ్ తెలుసుకుంటోందని, ఎటువంటి పుకార్లను నమ్మవద్దని కోరారు.

ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషనర్‌గా భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అరుణ్ గోయల్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆరువారాల క్రితం గోయల్ పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి బాధ్యతల నుంచి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు.

విభజన హామీల అమలుకు 26న ఢిల్లీలో నిరసన

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. విశాఖ ఉక్కును పరిరక్షించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టులు చేసి జైళ్లో పెడుతున్నారని విమర్శించారు. దీనిపై చంద్రబాబునాయుడుగానీ, పవన్ కల్యాణ్‌గానీ పెదవి విప్పకపోవడం శోచనీయమన్నారు. విభజన హామీల అమలుపై జరుగుతున్న పోరాటంలో అన్ని పక్షాలూ కలసి రావాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు నరేష్ పాల్గొన్నారు.

రైతు రక్షణకు మలిదశ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఒకటిన్నర రెట్ల మద్దతు ధర ఇస్తామన్నారు. వచ్చాక కుదరదని రైతులను నిలువునా మోసం చేశారు. భూములను, రైతులను కార్పొరేట్లకు అప్పగించేందుకు నల్లచట్టాలు తెచ్చి కుట్ర చేయగా రైతులు వీరోచితంగా ప్రతిఘటించారు. ఎన్నడూ లేని విధంగా 500 కు పైన సంఘాలు ఒకేతాటిపైకొచ్చి ఢిల్లీ సరిహద్దుల్లో 380 రోజులు ఏకధాటిగా బైఠాయించడం స్వాతంత్ర్యానంతరం జరిగిన ఉద్యమాల్లో తలమానికం. 750 మంది చనిపోయారు. రైతులకు అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్న దరిమిలా మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిడికి తట్టుకోలేక చట్టాలను నిరుడు నవంబర్ 19న రద్దు చేసుకుంది. ఇది రైతులు సాధించిన అపూర్వ విజయం. నాడు ఇచ్చిన హామీలైన మద్దతు ధరలకు చట్ట బద్ధత, రుణమాఫీ, విద్యుత్ చట్టం రద్దు, ఉద్యమంలో చనిపోయిన రైతులకు పరిహారం.. డిమాండ్లను సర్కారు పరిష్కరించలేదు. డిమాండ్ల సాధనకు, వ్యవసాయం, రైతు పరిరక్షణకు మలిదశ పోరాటానికి సన్నద్ధమవుతోంది సంయుక్త కిసాన్ మోర్చా. రెండేళ్ల క్రితం నల్ల చట్టాల రద్దు కోరుతూ రైతులు ఢిల్లీకి వచ్చిన నవంబర్ 26న అన్ని రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌ల వద్ద ఆందోళనలకు పిలుపునిచ్చాం. గవర్నర్లకు వినతి పత్రాలు ఇస్తాం. భవిష్యత్తులో అందరి మద్దతుతో ఉద్యమించేందుకు రైతులు కదలాలి... అని హన్నన్ మొల్లా పిలుపునిచ్చారు.

రెండు దుర్మార్గాలు

ఆర్ఎస్ఎస్, కార్పొరేట్లతో కలగలిసిన కేంద్రంలోని బిజెపి సర్కారు, భారతదేశాన్ని అమ్మడం, ప్రజలను విడగొట్టడం అనే రెండు దుర్మార్గాలకు ఒడిగట్టిందని ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే అన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను, రంగాలను ధ్వంసం చేశారని చెప్పారు. 'గొప్పగా చెప్పుకునే పిఎం కిసాన్‌లో 11 కోట్ల మందికి లబ్ధి అన్నారు. కానీ మూడు కోట్ల మందికి కూడా ఇవ్వలేదు. ఈ కాలంలో కొత్త ఉద్యోగాలు రాకపోగా ఆరు కోట్ల ఉద్యోగాలు ఊడాయి. ఆకలి సమస్యను ఎదుర్కొనే దేశాల్లో ఇండియా స్థానం 107కు దిగజారింది. నల్ల వ్యవసాయ చట్టాల రద్దుకు జరిగిన పోరాట స్ఫూర్తితో మలి దశ పోరాటం నిర్వహించి మోడీ ప్రభుత్వ మెడలు వంచాలి' అని ధావలే కోరారు. వచ్చే నెల 13-16 వరకు కేరళలోని త్రిసూర్‌లో జరిగే ఎఐకెఎస్ కాన్ఫరెన్స్‌లో భవిష్యత్తు పోరాటాలపై చర్చించి నిర్ణయాలు చేస్తాం. ఈ ప్రాంతం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన గడ్డ అని చెప్పారు.

గుంటూరుపై ప్రభావం

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సంక్షోభ ప్రభావం గుంటూరు ఏరియాపై ఎక్కువగా ఉందన్నారు. లక్షల ఎకరాల్లో మిర్చి పంటకు నిరుడు తామర తెగులొచ్చి తుడిచిపెట్టుకుపోగా పైసా కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని చెప్పారు. 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వేదికపై ఎఐకెఎస్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, విజూ కృష్ణన్, కృష్ణ ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు, పాశం రామారావు ఆశీనులయ్యారు. అతిధులను కె అజయ్ కుమార్ ఆహ్వానించగా జొన్నా శివశంకర్ వందన సమర్పణ చేశారు.

వ్యవసాయ బావులకు విద్యుత్ మీటర్లు

- **ఉత్తరప్రదేశ్ రైతుల ఆగ్రహం**
- **మీటర్ల తొలగింపు.. అధికారుల నిర్బంధం**

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని 'డబుల్ ఇంజిన్' సర్కారు అక్కడి రైతన్నల సహనాన్ని పరీక్షిస్తున్నది. వ్యవసాయ బావులకు (గొట్టపు బావులకు) విద్యుత్ మీటర్లు అమరుస్తూ వారిని ఆగ్రహానికి గురి చేస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు గుర్రుగా ఉన్నారు. విద్యుత్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రభుత్వంపై ఉద్యమాన్ని వారు తీవ్రతరం చేశారు. పశ్చిమ యూపీలోని రైతులు భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) ఆధ్వర్యాన పశ్చిమ విద్యుత్ వితరన్ నిగమ్ లిమిటెడ్ (పివివిఎన్ఎల్) లోపల ప్రభుత్వ అధికారులను కొన్ని గంటల పాటు బందీలుగా ఉంచారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో నీటిపారుదల అవసరాల కోసం ఉపయోగించే గొట్టపు బావులపై విద్యుత్ మీటర్లను అమర్చడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ ఆందోళన వేగంగా విస్తరిస్తున్నదనీ, త్వరలో ఉత్తర ప్రదేశ్ మొత్తాన్నీ చుట్టుముడుతుందని నిరసన వ్యక్తం చేసిన రైతులు తెలిపారు. "సిఎం యోగికి ఇలాంటి సూచనలు ఎవరు ఇస్తారు?" అని రైతులు ప్రశ్నించారు. చాలా మంది రైతులు తమ గొట్టపు బావుల నుంచి తొలగించిన విద్యుత్ మీటర్లను కూడా తెచ్చి, వాటిని పివివిఎన్ఎల్ ఆవరణలో పడేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను సీరియస్‌గా తీసుకోవటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మా డిమాండ్లను పరిష్కరించటంలో విఫలమైతే రాబోయే రోజుల్లో మరింత ముందుకెళ్తామని భారతీయ కిసాన్ యూనియన్ (బికెఎయు) అధ్యక్షుడు నరేశ్ తికాయత్ హెచ్చరించారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నదనీ, మీటర్లు అమర్చటంతో విద్యుత్ బిల్లులు అనేక రెట్లు పెరుగుతాయని అధికారులకు చెప్పినట్టు బికెయు జిల్లా బాగపత్ ప్రెసిడెంట్ రణ్‌వీర్‌సింగ్ చెప్పారు. తమ గొట్టపు బావులకు మీటర్లు అమర్చేందుకు అనుమతించబోమని అధికారులకు రైతులు చెప్పినట్టు సింగ్ తెలిపారు. ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నదని బిజ్నోర్‌లోని రైతు నాయకుడు అంకిత్ తోమర్ విమర్శించారు. కొద్ది పాటి ఆదాయంతో అధిక విద్యుత్ బిల్లుల భారాన్ని భరించలేకపోతున్నామని రైతులు వాపోయారు. ఇంతకుముందు, విద్యుత్ బిల్లు నెలకు రూ.2000గా ఉంటే ఇప్పుడు అది రూ.10 వేలకు పెరిగిందన్నారు. రైతుల సహనాన్ని ప్రభుత్వం ఎంతకాలం పరీక్షిస్తుందని ప్రశ్నించారు. ఉత్తర ప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆదేశాలను అనుసరిస్తున్నామని, నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు అర్థం చేసుకోవాలని పివివిఎన్ఎల్ ఎమ్‌డి అరవింద్ బంగారి అన్నారు. లోడ్ డిమాండ్‌ను అంచనా వేయటానికి, ఓవర్‌లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లకు నష్టం జరగకుండా నిరోధించటానికి మాత్రమే మీటర్లను అమర్చామని ఆయన తెలపటం గమనార్హం.

సొంత ఆదాయమంతా వడ్డీలకే
ఆరేళ్లలో రెట్టింపుగా పెరిగిన భారం

- **రిజర్వ్‌బ్యాంకు తాజా లెక్కల్లో వెల్లడి**

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయంలో అధికభాగం చేసిన అప్పులకు చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతోంది ఏడాదికి ఏడాదీ వడ్డీల భారం పెరిగిపోతుండడంతో ఇతర కార్యక్రమాలకు నిధులు చాలని పరిస్తితి నెలకొంది. తాజాగా రిజర్వ్‌బ్యాంకు ప్రకటించిన గణాంకాలు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. వీటిప్రకారం రాష్ట్ర ఆదాయంలో సగానికి పైగా వడ్డీలకు చెల్లించాల్సివస్తోంది. గత ఆరేళ్లలో వడ్డీలకు చెల్లించే మొత్తం రెట్టింపుకన్నా ఎక్కువగా రికార్డయింది. రాష్ట్ర అవసరాల కోసం తీసుకునే అప్పుల్లో ఎక్కువ శాతం సెక్యూరిటీ బ్యాండ్లను తనఖా పెట్టడం ద్వారా బహిరంగ మార్కెట్ రుణాల నుంచి తీసుకుంటుండగా, విద్యుత్ బ్యాండ్లు, వేస్ అండ్ మీన్స్, నబార్డ్ రుణాలు, జాతీయ సహకారాభివృద్ధి సంస్థ నుంచి, ఇతర బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఉంటాయి. వీటిపై ప్రతి నెలా తప్పనిసరిగా వడ్డీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 22,740 కోట్ల రూపాయలను ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వడ్డీగా చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్ర విభజన జరిగిన 2014-15లో 10,007 కోట్ల రూపాయల వడ్డీని చెల్లించగా, 2015-16లో కొంత వరకు తగ్గి 9,848 కోట్లు వడ్డీకి చెల్లించారు. అయితే అక్కడి నుంచి మళ్లీ పెరు గుతూ ఖజానాకు భారంగా మారుతోంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ భారం 22 వేలకోట్లు దాటిపోవడం గమనార్హం.

ఎనిమిదో స్థానంలో

దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వడ్డీ భారం పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ ఎనరిమిదో స్థానంలో నిలిచింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ 41,603 కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపులతో అగ్రస్థానంలో ఉండగా, తరవాత స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, వశ్చిమబెంగాల్, రాజస్థాన్, కేరళ, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ 17,584 కోట్ల రూపాయల వడ్డీ భారంతో ఉండడం గమనార్హం.

ఆరేళ్లలో వడ్డీల చెల్లింపులు ఇలా (రూ. కోట్లలో)

సంవత్సరం	వడ్డీ
2015-16	9,848
2016-17	11,697
2017-18	13,847
2018-19	15,342
2019-20	17,653
2020-21	22,026
2021-22	22,740

మీ కోసం

ఎండుమిర్చి ముక్కలను చల్లి మాంసాన్ని వేయిస్తే బంగారు గోధుమ రంగులో వస్తుంది.

జీవన సౌరభం

అభ్యాసం సృజనాత్మకతను ఇస్తుంది. సృజన ఆలోచనా శక్తిని పెంచుతుంది.

దొంగ దొరికాడు!

అనంతవరంలో రైతు కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. ఆ గ్రామస్తులు చాలా మంచివారు. ఎవరికైనా సమస్య వస్తే ఒక్కటై పరిష్కరించుకుంటారు. ఈ ఊరిలో బాగా డబ్బు ఉందన్న విషయం పొరుగూరులో ఉన్న సోముకు తెలిసింది. తాను చిన్ననాటి నుంచే దొంగతనాలు చేస్తుండేవాడు. ఒకరోజు రాత్రి ఆ ఊరు దొంగతనం చేయడానికి వెళ్ళాడు. ఒక ఇంట్లో డబ్బు దోచుకున్నాడు. తెల్లవారగానే దొంగతనం విషయం ఊరంతా తెలిసింది. దొంగ ఎవరో తెలుసుకోలేకపోయారు. కొన్ని రోజుల తర్వాత సోము ఆ ఊరిలో మరొక ఇంటిలో దొంగతనం చేశాడు. ఈసారి గ్రామస్తులు పోలీసులకు చెప్పారు. వారు ఎవరి ఇంటికి వారే కాపలా ఉండి రక్షించుకోమని జాగ్రత్తలు చెప్పారు. చాలా రోజుల తర్వాత సోము ఆ ఊరిలో మళ్లీ దొంగతనం చేసాడు. గ్రామస్తులకు ఏమి చేయాలో అర్థం కాలేదు.

ఆ ఊరిలో అమూల్య అనే బాలిక పదవ తరగతి చదువుతోంది. దొంగను పట్టించడానికి ఊరంతా సిసి కెమెరాలు పెట్టించమని గ్రామ పెద్దలకు సూచించింది. ఆ ఆలోచన బాగుందని ఊరంతా సిసి కెమెరాలు అమర్చారు. రాత్రి సమయంలో వాటిని చూడడానికి కొందరు యువకులను నియమించారు.

సోము ఒక రోజు రాత్రి నల్ల చొక్కా, మాస్క్ పెట్టుకుని ఒక ఇంట్లో దొంగతనం చేస్తూ, సిసి కెమెరాల్లో చూస్తున్న యువకులకు పట్టుబడ్డాడు. వారు అతడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దొంగతనం చేసిన సొమ్ము మొత్తం రైతులకు ఇప్పించారు పోలీసులు. సోముకు శిక్ష పడింది. మంచి సూచన చేసిన అమూల్యను అందరూ అభినందించారు.

- మల్లు గారి రేష్మ ,
10 వ తరగతి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ



కె. మోతిలాల్, 9వ తరగతి.
శ్రీ సాయిరాం విద్యాలయ పాఠశాల,
పిచ్చాటూరు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఊరంతా కలిసి .. 'ఉన్నత'ంగా నిలిపారు!

అభివృద్ధి చెందిన ప్రస్తుత పాఠశాల

అది నిత్యం కరువు కటాకాలతో అల్లాడుతున్న మారుమూల గ్రామం. అభివృద్ధికి ఆమడ దూరంలో విసిరేసినట్లు ఉంటుంది. ఆ గ్రామ జనాభా సుమారు నాలుగు వేల మంది అయినా వలస కుటుంబాలే ఎక్కువ. ఉన్నవారంతా చెరుకు, ఇటుక బట్టీల పనులకు వెళ్లి పొట్టపోసుకుంటారు. తమతో పాటు తమ పిల్లల్నీ వెంట తీసుకొనిపోతారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎత్తివేయాలని ఆదేశాలు వచ్చాయి. దాంతో అప్రమత్తం అయిన ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులూ సమిష్టి కృషితో ఇంటింటికి తిరిగి పిల్లల సంఖ్య పెంచారు. దాతల సహాయంతో ప్రాథమికోతన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలగా మార్చుకోగలిగారు. నూతన టెక్నాలజీ, సౌకర్యాలను ఈ పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన అందిస్తోంది.

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం విశ్వనాథపురం గ్రామంలో యుపి పాఠశాల ఉంది. ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఏడో తరగతి వరకూ విద్యాబోధన చేస్తున్నారు. ఆ ఊరికి చెందిన కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను త్రిపురాంతకం, యర్రగొండపాలెం, కుంట ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తారు. ఆ ఊరికి ప్రయివేటు స్కూలు బస్సులు వస్తున్నాయి. ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు వంది మంది వస్తున్నారు. ఏడో తరగతిలో11 మందే ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్నా ఉన్న వారే అన్ని సబ్జెక్టులూ బోధిస్తూ విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల్లో పిల్లల శాతం చాలా తక్కువగా ఉందంటూ పాఠశాల మూసేయాలని ఉన్నత అధికారులు ఒత్తిడి చేయసాగారు. దీంతో, ఎలాగైనా పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని, విద్యార్థులకు ప్రాథమిక విద్యను దూరం కాకుండా చేయాలని ఎంఈవో తులసి మల్లిఖార్జున నాయక్ స్కూలు హెడ్ మాస్టారు కట్టా రాజశేఖర్‌కు... సూచించారు.

ఇంగ్లీషులో క్లాసులు

విద్యార్థులకు పాఠాలతో పాటు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడేలా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రతి సబ్జెక్టులోనూ వారంలో ఒకసారి స్లిప్‌టెస్టులు నిర్వహించి, మెయిన్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించారు. నెలలో ఒకసారి పేరెంట్స్ మీటింగ్ పెట్టి, పిల్లల ఆలోచనలు, వారి అభిరుచులు గురించి వివరించడం, ఇంటి దగ్గర ఎలా చదివించాలో, హోం వర్క్ ఎలా చేయించాలో సూచించేవారు. వెనకబడిన పిల్లలకు మూడు గంటల పాటు అదనంగా క్లాసులు నిర్వహించారు. ఏ క్లాసులో ఏఏ సబ్జెక్టుల్లో పిల్లలు వెనకబడుతున్నారో గుర్తించి, వారికి ఓర్పుతో ఆ పాఠాలను మళ్లీ వివరంగా చెప్పేవారు. బట్టీ విధానాన్ని మాన్పించారు. సైన్సు పాఠాలను ప్రయోగాత్మంగా వివరించారు. మూడు నెలలకోసారి క్షేత్ర పర్యటనలకు బయటకు తీసుకెళ్లారు. దాంతో మూడు నెలల్లో పిల్లల చదువులో, ప్రవర్తనలో మెరుగుదల కనిపించింది. ప్రయివేటు స్కూలు పిల్లలతో సమానంగా ఇంగ్లీషులో మాట్లాడసాగారు. గ్రామంలోని తల్లిదండ్రుల ఆలోచనల్లోనూ మార్పు వచ్చింది. 'టీచర్లు పాఠాలు బాగా చెబుతున్నారు' అని ఊరంతా అనుకున్నారు. ఉపాధ్యాయలు కూడా తమ పిల్లల్ని అదే పాఠశాలలో చేర్చారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేటు స్కూళ్లకు పంపటం మాన్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్చారు. స్కూలు మానుకుని పనులకు, ఇళ్ల దగ్గర ఉంటున్న పిల్లలు సైతం బడిబాట పట్టారు. ఒకప్పుడు 113 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పుడు 282కి చేరింది. దాంతో ఈ సంవత్సరం పదో తరగతి వరకూ స్కూలు అప్ గ్రేడ్ అయింది. తరగతులు తరలిపోకుండా తమ వంతు కృషి చేసిన టీచర్లను ఎంఈవో తులసి మల్లికార్జున అభినందించారు.

కట్టా రాజశేఖర్, హెచ్ఎం

ప్రత్యేక శ్రద్ధ కనబరిచి

స్కూలు మరొక ఊరుకు తరలిపోతుందన్న ఆలోచనతో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌కు నిద్ర పట్టలేదు. గిరిజన కుటుంబాలకు చెందిన పిల్లల పరిస్థితి ఏంటి? ఆలోచించారు. తోటి టీచర్లతో చర్చలు జరిపారు. పాఠశాల్లో పిల్లల సంఖ్య పెరిగేలా ప్రణాళిక రూపొందించారు. వీరంతా యువ టీచర్లు కావడంతో రాజేశేఖర్‌కు సహకరించేందుకు ముందుకు వచ్చారు. బృందం మొత్తం కలిసి ఊరంతా తిరిగారు. సర్పంచ్‌తో మాట్లాడారు. గ్రామస్తులతో సమావేశం వేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన బాధ్యత అని సందేశం ఇచ్చారు. సాయంత్రం వేళల్లో ఇల్లిల్లు తిరుగుతూ ఎందుకు ప్రయివేటు స్కూలుకు పంపుతున్నారో తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.



ఉపాధ్యాయ బృందం

గ్రామస్తులంతా ఏకమై ...

'ప్రభుత్వ పాఠశాల్లో టీచర్లందరూ పిల్లలకు పాఠాలు బాగా చెబుతున్నారు. ప్రయివేటు స్కూళ్లకు వేలకు వేలు ఫీజులు కట్టి బాగుచేయడం ఎందుకు?' అనుకున్నారు గ్రామస్తులు. అదే డబ్బుతో మన పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకుందాం. ప్రభుత్వ పాఠశాలను నిలుపుకుందాం అనుకున్నారు. సర్పంచ్ శేషం మాధవీ లత ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి రూ. 8 లక్షలు విరాళాలు సేకరించారు. దాంతో 32.50 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారు. గ్రామస్తులైన గడిమెట్ల బాల రంగయ్య, గాలెయ్య, శేషం రంగయ్య, గల్లా రాములు ముందుకు వచ్చి 1.50 ఎకరాల స్థలాన్ని దానంగా ఇచ్చారు. పిల్లలు అంతా కలిసి కూర్చునేలా షెడ్, వంటగది, అదనపు తరగతి గదులు, డయాస్, నిర్మించారు. విద్యా కమిటీ చైర్మన్ దాసరి వీరనారాయణ భోజనశాల సౌకర్యం కల్పించారు.

నాడు నేడు ద్వారా..

నాడు నేడు ద్వారా మంత్రి సురేష్ సహకారంతో అదనపు గదులు, ప్రహరీ గోడ నిర్మించారు. ఆర్వో ప్లాంట్, టివి, కంప్యూటర్ వంటి అధునాతన సౌకర్యాలు కల్పించారు. శేషం రంగబాబు పాఠశాల ముఖద్వారాన్ని నిర్మించారు. ఉపాధ్యాయులు కూడా స్కూలు కోసం విరాళాలు ఇచ్చారు. సిహెచ్ ఏడు కొండలు రూ. 50 వేలతో కటాంజనం సౌకర్యం కల్పించారు. కటికి శంకర్ రూ. 50 వేలతో రేకుల షెడ్డు నిర్మించారు. శేషం రంగారావు గ్రామస్తులను ఏకం చేసి ఉపాధ్యాయులను ఉత్తేజ పరుస్తూ స్కూలు అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించారు. ఊరందరూ కలిసి ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా తీర్చిద్దుకున్నారు. ఆ కృషి ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది.

- రాజా రామయ్య,
త్రిపురాంతకం విలేకరి

ఆర్ఆర్ఆర్ 2 : నా దగ్గర మంచి ఐడియా ఉంది



రాజమౌళి తెరకెక్కించిన సినిమా 'ఆర్ఆర్ఆర్'. రామ్ చరణ్, జూనియర్ ఎన్‌టీఆర్ హీరోలుగా నటించిన ఈ చిత్రం పాన్ ఇండియాగా పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆస్కార్ బరిలో నిలిచిన ఈ చిత్రం అకాడమీ పురస్కారాల కోసం పలు కేటగిరీల్లో పోటీపడుతోంది. ఈ నేపథ్యంలో అమెరికాలో తాజాగా 'ఆర్ఆర్ఆర్' స్క్రీనింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ సీక్వెల్‌పై రాజమౌళి స్పందించారు. 'సినిమా విజయం సాధించిన తరువాత కథను కొనసాగిస్తారా లేదా అనే ఆసక్తి తప్పకుండా ఉంటుంది. అయితే ఆ తర్వాత వచ్చే ఐడియాతో మరో సినిమాను తెరకెక్కించవచ్చా లేదా అని నేను ఆలోచిస్తాను. ఆ ఐడియాతో చిత్రాన్ని రూపొందించలేకపోతే ఆ కథను కొనసాగించను. ఆర్థిక లాభం కోసం కూడా ఆ మూవీని చేయను. ఆ విషయంలో నాకు చాలా స్పష్టత ఉంది. 'ఆర్ఆర్ఆర్' చేస్తున్నప్పుడే సీక్వెల్‌పై మా దగ్గర కొన్ని మంచి పాయింట్స్ ఉన్నాయి. కానీ అవి ఆసక్తికరంగా లేకపోవడంతో పక్కన పెట్టేశాం. కొన్ని వారాల క్రితమే మా కుటుంబ సభ్యులకు ఓ లైన్ తట్టింది. అది నాకు చాలా అద్భుతమనిపించింది. సినిమాగా రూపొందాలంటే ఎంతో మంది కలసి పనిచేయాలి. ముఖ్యంగా పూర్తి స్క్రిప్ట్ సిద్ధం కావాలి. తర్వాతే ఏ విధంగా తెరకెక్కించాలి, రూపొందించాలి అని ఆలోచిస్తాం. ప్రస్తుతానికైతే నా దగ్గర ఆర్ఆర్ఆర్-2కి సంబంధించి అద్భుతమైన ఐడియా ఉంది. ఆ పాయింట్‌తోనే తెరకెక్కిస్తాను'

రజనీకాంత్ 'జైలర్' గ్లింప్స్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్'. నెల్సన్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మేకింగ్ గ్లింప్స్‌ను అభిమానులతో పంచుకుంది. వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్ అదిరిపోయే లుక్ లో కనిపించారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రియాంక అరుళ్‌మోహన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 14న రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

త్వరలో బాలయ్య - రావిపూడి చిత్రం

ఆరుపదుల వయసులోనూ వరుసగా యాక్షన్ సినిమాలు చేస్తూ యువ హీరోలకు సవాల్ విసురుతున్నాడు నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం బాలకృష్ణ, దర్శకుడు అనీల్ రావిపూడితో మాస్ ఎంటర్‌టైనర్ చిత్రం చేస్తున్నారు. ఫాదర్-డాటర్ ఎమోషన్‌తో సాగే ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 8న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో బాలకృష్ణ 45 సంవత్సరాలున్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఆయన కూతురుగా హీరోయిన్ శ్రీలీల నటిస్తుంది. షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారిపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు.

21న 'హనుమాన్' టీజర్

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజా సజ్జా హీరోగా నటిస్తున్న చిత్రం 'హనుమాన్'. సూపర్ హీరో ఫాంటసీ నేపథ్యంలో 'హనుమాన్' అనే పాన్ ఇండియా సినిమాను రూపొందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం టీజర్‌ను నవంబర్ 15న రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం ముందు ప్రకటించింది. కానీ సూపర్ స్టార్ కృష్ణ మరణించడంతో టీజర్ రిలీజ్‌ను పోస్ట్ పోన్ చేశారు. కాగా తాజాగా మేకర్స్ కొత్త డేట్‌ను వెల్లడించారు. నవంబర్ 21న రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం పేర్కొంది. హీరోయిన్‌గా అమృత అయ్యర్ నటిస్తుంది. వరలక్ష్మీ శరత్ కుమార్ కీలకపాత్ర పోషిస్తుంది. వినయ్‌రాయ్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

డబ్బింగ్ సినిమాల విడుదల ఆపమనడం సరికాదు



రాబోయే సంక్రాంతి పండగకి చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', బాలకృష్ణ నటించిన 'వీరసింహా రెడ్డి' విడుదలకి సిద్ధంగా ఉన్నాయి. దీనితో పాటు దిల్ రాజు నిర్మిస్తున్న విజయ్ నటించిన 'వారసుడు' చిత్రం కూడా సంక్రాంతికి విడుదల అవుతున్నట్టు ప్రకటించారు. అయితే రెండు తెలుగు సినిమాలు పండక్కి సిద్ధంగా ఉండగా డబ్బింగ్ సినిమా విడుదల చేస్తున్నందుకు ఇండస్ట్రీలో ఇప్పుడు పెద్ద చర్చే నడుస్తోంది. తెలుగు నిర్మాతల మండలి కార్యదర్శి టి. ప్రసన్న కుమార్ కొన్ని రోజుల క్రితం పండగ సమయంలో తెలుగు సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, డబ్బింగ్ సినిమాలు తరువాత విడుదల చేసుకోవాలని, థియేటర్స్ తెలుగు సినిమాలకే ఇవ్వాలని ప్రెస్ నోట్ రిలీజ్ ఇచ్చారు దీనిపై ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి స్పందించారు.:

'డబ్బింగ్ సినిమాల విడుదల ఆపండి అనడం సరికాదు: ఇది సరైన విధానం కాదు. సినిమా ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చు. ఇప్పుడు ప్రతి సినిమా పాన్ ఇండియా సినిమాగా విడుదల అవుతోంది. చాలా తెలుగు సినిమాలు అన్ని భాషల్లోకి డబ్బింగ్ చేసి విడుదల చేస్తున్నారు. కావాలంటే తెలుగు సినిమాలకి ఎక్కువ థియేటర్స్ ఇవ్వండి, తరువాత డబ్బింగ్ సినిమాలకి ప్రిఫెరెన్సు ఇవ్వండి. గతానికి ఇప్పటికి చిత్ర రంగంలో చాలా మార్పులు వచ్చాయి. కంటెంట్ బాగుంటే ఏ భాషా సినిమా అయినా ప్రేక్షకులు చూస్తార'ని తమ్మారెడ్డి చెప్పారు.

మనికా బాత్రాకు కాంస్యం

టేబుల్ టెన్నిస్ స్టార్ మనికా బాత్రా ఆసియా కప్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో కాంస్య పతకం సాధించింది. ఈవెంట్‌లో పతకం గెలిచిన మొదటి భారతీయ మహిళా ప్యాడ్లర్‌గా నిలిచింది మానికా బాత్రా. ప్రపంచ 6వ ర్యాంకర్, 3 సార్లు ఆసియా ఛాంపియన్ హీనా హయాటాతో జరిగిన కాంస్య పతక మ్యాచ్‌లో ఆమె 4-2 తేడాతో గెలిచింది.

బాత్రా తన ప్రత్యర్థిని 11-6, 6-11, 11-7, 12-10, 4-11, 11-2 తేడాతో ఓడించింది. అంతకుముందు సెమీఫైనల్ మ్యాచ్‌లో మిమా ఇటో చేతిలో 2-4 తేడాతో ఓడిపోయింది. ఆమె ఓడిపోయినప్పటికీ, ఆమె కాంస్య పతక మ్యాచ్‌లో ఆడి బహుమతిని కైవసం చేసుకుంది.

నేటి నుంచి సాకర్ సమరం

ఫుట్‌బాల్ క్రీడాభిమానుల పండుగకు నేడు తెర లేవనుంది. సాకర్ సమరానికి ఖతార్ వేదికగా సర్వం సంసిద్ధమైంది. 29 రోజుల పాటు కొనసాగే ఫిఫా వరల్డ్ కప్ 2022 ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఆతిథ్య ఖతార్, ఈక్వెడార్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. దీంతో మెగా క్రీడా సంబరం ప్రారంభం కానుంది.

హోరెత్తిన ఇండియన్ రేసింగ్ లీగ్

హుస్సేన్ సాగరతీరంలో ప్రారంభించిన మంత్రి కెటిఆర్

తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహణ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం ఫార్ములా ఇ-కార్ రేస్‌కు వేదికైంది. హుస్సేన్‌సాగర్ తీరంలో సెక్రటేరియేట్-నెక్లెస్ రోడ్ రహదారిపై అభివృద్ధి చేసిన స్ట్రీట్ సర్క్యూట్‌పై ఇండియన్ రేసింగ్ లీగ్ ట్రయల్ రన్‌ను తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ శనివారం ప్రారంభించారు. స్పోర్ట్స్ రేసింగ్ కార్లు రయ్ రయ్‌మంటూ పరుగులు తీశాయి. హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఫార్ములా కార్ రేస్‌లను తిలకించేందుకు ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 3.10 గంటల నుంచి 3.20 వరకు క్వాలిఫయింగ్-1 డ్రైవర్ 'ఏ' బృందం, 3.30 నుంచి 3.40 నిమిషాల వరకు క్వాలిఫయింగ్-2 'బి' బృందం రేస్ ప్రారంభించింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి 4.45 గంటల వరకూ మెయిన్ రేస్ జరిగింది. 2023 ఫిబ్రవరి 11న జరగనున్న ఫార్ములా ఇ-కార్ రేస్ ప్రిపరేషన్‌లో భాగంగా రెండు రోజుల పాటు నిర్వాహకులు ఇండియన్ రేసింగ్ నిర్వహిస్తున్నారు. ఈ రేసింగ్‌లో 12 కార్లు, ఆరు బృందాలు, నలుగురు డ్రైవర్లు, మహిళా రేసర్లు పాల్గొన్నారు. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో 50 శాతం దేశంలోని రేసర్లు, మరో 50 శాతం విదేశీ రేసర్లు భాగస్వాములయ్యారు. పెట్రోల్ కార్లు 240 కిలోమీటర్ల స్పీడ్‌తో వెళ్లాయని, ఎలక్ట్రిక్ కార్లయితే గరిష్ట వేగం 320 కిలోమీటర్లు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకుల కోసం నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 7,500 టికెట్లు అమ్ముడుపోయాయని తెలిపారు. మంత్రి కెటిఆర్, పలువురు ప్రముఖులు ఐమాక్స్ వద్ద ప్రేక్షకులతోపాటు నిల్చుని రేసింగ్‌ను వీక్షించారు. హైదరాబాద్, బెంగళూరు, గోవా, చెన్నై, కొచ్చి బృందాలు రేసింగ్‌లో పాల్గొన్నాయి. ఇండియన్ రేసింగ్ లీగ్ సందర్భంగా నెక్లెస్ రోడ్, ఎన్‌టిఆర్ మార్గ్‌లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఖైరతాబాద్ కూడలి నుంచి ఫ్లైఓవర్ మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు నెక్లెస్ రోడ్ రోటరీ వైపు వెళ్లడానికి అనుమతించలేదు. పిజెఆర్ విగ్రహం, షాదన్ కాలేజీ, రవీంద్ర భారతి వైపు మళ్లించారు. బుద్ధ భవన్, నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్ రోడ్ రోటరీ వైపు వచ్చే వాహనాలను రాణిగంజ్, ట్యాంక్ బండ్ వైపు పంపారు. రసూల్ పురా, మినిస్టర్ రోడ్ నుంచి నల్లగుట్ట మీదుగా నెక్లెస్ రోడ్ రోటరీ వైపు వచ్చే వాహనాలను నల్లగుట్ట జంక్షన్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లించారు. ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి తెలుగుతల్లి, ట్యాంక్ బండ్ వైపు వెళ్లే వాహనాలను కట్ట మైసమ్మ దేవాలయం వైపు పంపారు. బిఆర్‌కె భవన్ నుంచి నెక్లెస్ రోడ్ రోటరీ వైపు వెళ్లే వాహనాలను తెలుగు తల్లి జంక్షన్ వద్ద ఇక్బాల్ మినార్ - రవీంద్ర భారతి జంక్షన్ వైపు మళ్లించారు. జనసమ్మర్ధం కలిగిన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68